RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

## నేటి నుంచి భూభారతి అమలు

ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం

అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



-2లో

## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య



-2లో

5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :196 | గురువారం 02 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

## జిఎస్టీ వసూళ్లలో 8.8శాతం వృద్ధి





మార్చిలో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు

-2లో


## ఇరాన్‌పై 800 సార్లు యుద్ధ విమానాల దాడి

16వేలకు పైగా బాంబులు వేసిన ఫైటర్లు

వెల్లడించిన ఇజ్రాయిల్ మిలిటరీ శాఖ



-2లో





-2లో

## కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

ఇక నేరుగా ఖాతాల్లో జీతాలు జమచేయనున్న ప్రభుత్వం

వేలాది మంది ఉద్యోగులకు లబ్ది చేకూరే అవకాశం

## అడుగంటుతున్న జూరాల ప్రాజెక్ట్

ఆందోళనలో ఆయకట్టు రైతాంగం

కర్నాటకతో మాట్లాడనున్న మంత్రి ఉత్తమ్



ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోయిల్ సాగర్ ఆయకట్టును ఆదుకోవడానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని, సంబంధిత మంత్రిని కోరారు.

-2లో



-2లో

## మంత్రి పొంగులేటి అక్రమాలపై హౌజ్ కమిటీ కోరాం

సిఐడి విచారణ జరిగితే తేలేదేమీ ఉండదు

కడియం ఏ పార్టీలో ఉన్నాడో తెలపాలన్నాం

ఇవన్నీ అడిగితే కేసులతో వేధింపులా

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని బయటపెడితే ప్రభుత్వం స్పందించడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్ మండిపడ్డారు. మైనింగ్‌పై జరుగుతున్న అవినీతిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. సభాసంఘం వేయాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు.

## ఆరు గ్యారెంటీలపై నిలదీయండి



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో 6 గ్యారంటీల అమలులో అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరిపై నిరసన తెలుపుతూ నిలదీయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామచందర్‌రావు పార్టీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ముందుగా 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లయినా ఇంతవరకు అమలు చేయకుండా మోసం చేస్తుందని అన్నారు. ఓటర్ల జాబితా సమగ్ర సర్వేలో బూత్ స్థాయి కార్యకర్తలు బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి బోగస్ ఓటర్లను ఏరి వేయడంలో సహకరించాలన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు రాబోయే రోజుల్లో ఎప్పుడైనా వచ్చే అవకాశమున్నందున పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.



## నేడు నగరంలో హనుమాన్ శోభాయాత్ర

**3వేల మందితో పోలీస్ బందోబస్తు**

హైదరాబాద్: నగరంలో హనుమత్ జయంతికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇకపోతే గురువారం హనుమత్ జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహించడం ఏటా ఆనవాయితీగా వస్తోంది. ఏప్రిల్ 2న హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉత్సవ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించాక పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రధాన యాత్రలో సుమారు 168 శోభాయాత్రలు కలవనున్న నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా సుమారు 3వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. యాత్ర నిర్వహణలో వలంటీర్లకు తగిన శిక్షణ ఇచ్చి, రోప్ పార్టీ సభ్యులను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. ఫ్లై ఓవర్లు, రైల్వే బ్రిడ్జిల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు మళ్లింపులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఈ వేసవిలో మండుటెండలు ఖాయం

**మూడు నెలలు ఎండలు, వడగాలులు తప్పవు**

**భారత వాతావరణశాఖ హెచ్చరిక**

హైదరాబాద్: రాష్ట్రంలో ఈ వేసవి సీజన్ మొత్తం ఎండ మంట పుట్టించనుంది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు పగటి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదుకానున్నాయని వాతావరణ వాఖ హెచ్చరించింది. రానున్న మూడు నెలలకు దేశంలో వాతావరణ పరిస్థితులు, ఎండలు, వడగాడ్పులు, వర్షాలపై భారత వాతావరణ శాఖ(ఐఎండీ) బులెటిన్ విడుదల చేసింది. వచ్చే మూడు నెలలు రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారే అవకాశం ఉంది. ఏపీతోపాటు ఒడిశా, తెలంగాణలో కొంత భాగం, పశ్చిమ బెంగాల్, బిహార్, యూపీ, ఈశాన్య రాష్టాల్లో్ర పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదుకానున్నాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం లేదా అంతకంటే తక్కువగా నమోదవుతాయి. ఈ మూడు నెలల్లో ఎక్కువ రోజులు వడగాడ్పులు వీయనున్నాయి. ఏప్రిల్‌లో సగటున మూడు, నాలుగు రోజులు, మే, జూన్ నెలల్లో పది, అంతకంటే ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. రాత్రి వాతావరణం కూడా వేడిగానే ఉండనుంది. దేశంలోని 95 శాతం ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి.

ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. ఏప్రిల్‌లో రాష్ట్రంలోని గోదావరి జిల్లాలు తప్ప మిగిలిన ప్రాంతాల్లో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఇక ఏప్రిల్‌లో ఈశాన్య రాష్ట్రాలు తప్ప దేశంలోని అనేక ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానుంది. మార్చిలో సాధారణ వర్షపాతం 29.9 మిల్లీమీటర్లకుగాను 33.7 మిల్లీమీటర్లు నమోదైంది. 1901 నుంచి ఇప్పటి వరకు మార్చిలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోద వడం ఇది 32వ సారి. పసిఫిక్ మహాసముద్రంలో లానినా చివరిదశకు చేరుకుంది. కొద్దిరోజుల్లో తటస్థ పరిస్థితులకు చేరుకునే అవకాశం ఉందని అంతర్జాతీయ మోడల్స్ వెల్లడిస్తున్నాయి. దీనికి అనుగుణంగా ఏప్రిల్ నుంచి జూన్ వరకు తటస్థ పరిస్థితులు కొనసాగుతాయని, జూన్(నైరుతి రుతుపవనాల ప్రారంభం) నుంచే ఎల్‌నినో మొదలవుతుందని ఐఎండీ అంచనా వేసింది.



## దశాబ్దాలుగా ప్రజలను మోసం చేస్తున్న కూటములు

**రెండు కూటములను సాగనంపండి**

**కేరళ ప్రచారంలో రాజ్‌నాథ్ సింగ్ పిలుపు**

తిరువనంతపురం: కేరళంలోని కష్టజీవులు, నిజాయతీపరులైన ప్రజలను దశాబ్దాలుగా లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, యునైటెడ్ డెమోక్రటక్ ఫ్రంట్‌లు వంచిస్తున్నాయని, రెండు కూటమిల్లో ఎవరో ఒకరిని ఎంచుకోవడం కాకుండా రెండింటినీ ఇంటికి సాగనంపాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరవూర్ నియోజకవర్గంలో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ఎల్డీఎఫ్, యూడీఎఫ్ జెండాలు, గుర్తులు వేరైనప్పటికీ వాటి ప్రవర్తన, క్యారెక్టర్ ఒకటేనని చెప్పారు. ఆలోచనా ధోరణి కూడా ఒకటేనన్నారు. సమాజాన్ని విడగొట్టడం, కేరళం ఆర్థిక వ్యవస్థను పతనం చేయడం కోసం పనిచేస్తుంటాయని విమర్శించారు. ఎల్డీఎఫ్ అంటే లూటీలు, విభజనలు, వైఫల్యం(లూట్, డివిజన్, ఫెయిల్యూర్) అని రాజ్‌నాథ్ నిర్వచించారు. యూడీఎఫ్‌ను నమ్మదగని, నిజాయతీలేని, మోసపూరితమైనది(అన్‌ట్రస్ట్‌వర్తీ, డిసానెస్టీ, ఫ్రాడ్)గా రాజ్‌నాథ్ అభివర్ణించారు. రెండిట్లోనూ 'ఎఫ్' అనేది కామన్ అనీ, 'ఫ్రంట్' అంటే కరప్షన్ అని ఘాటుగా విమర్శించారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఈ సారి కేరళం ఎన్నికల్లో ఎల్డీఎఫ్, యూడీఎఫ్‌కు గట్టి సవాల్ విసిరేందుకు ప్రచారం ముమ్మరం చేస్తోంది. సీపీఎం సారథ్యంలోని ఎల్డీఎఫ్ దశాబ్ద కాలంగా అధికారంలో ఉంది.



ముఖ్యమంత్రి పినరయి విజయన్ సారథ్యంలో ఎల్డీఎఫ్ కూటమి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు పట్టుదలగా ఉంది. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ పినరయి విజయన్ వైఫల్యాలను ఎండగడుతూ ఈ సారి 100 సీట్లలో తమ గెలుపు ఖాయమంటూ ప్రచారం సాగిస్తోంది. కాగా, బీజేపీ ఓట్ షేర్ కొన్నేళ్లుగా గణనీయంగా పెరిగిందని, ఓటర్లు ఇప్పుడు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని ఎన్డీయే అభ్యర్థి అనూప్ ఆంటోని తెలిపారు. కాగా, కేరళం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒకే విడతలో ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# నేటి నుంచి భూభారతి అమలు

**ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం**

**అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**



హైదరాబాద్: తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఒక్క క్లిక్‌తో రైతుల భూములకు సంబంధించిన పూర్తి సమాచారం లభించేలా పోర్టల్‌ను రూపొందించామని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు పొందవచ్చని చెప్పారు. ధరణిలో 36 మాడ్యూల్స్ ఉండగా.. వాటి గందరగోళానికి చెక్?పెడుతూ భూభారతిలో అన్నింటినీ ఒకే చాప్టర్ కిందకు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు.

# రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

**5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర**

**ప్రభుత్వ తీఈరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత**



హైదరాబాద్:రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు.

# అడుగంటుతున్న జూరాల ప్రాజెక్ట్

మహబూబ్‌నగర్: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాణాధారమైన జూరాల ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో పాలమూరు రైతాంగం ఆందోళన చెందుతోంది. దీంతో సాగునీటితో పాటు, తాగునీటి కష్టాలు తప్పేలా లేవు. ఎండలు ముదురుతున్న కొద్దీ ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు పడిపోవడంతో కోయిల్ సాగర్ లిఫ్ట్ మోటార్లకు నీరు అందడం లేదు. దీని ప్రభావం కోయిల్ సాగర్ చివరి ఆయకట్టుపై తీవ్రంగా పడుతోంది, సాగునీరు అందక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయే స్థితికి చేరుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోయిల్ సాగర్ ఆయకట్టును ఆదుకోవడానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని , సంబంధిత మంత్రిని కోరారు.మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ఈ సాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడి, జూరాలకు కనీసం 5 టీఎంసీల నీటిని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఫోన్ సంప్రదింపులకే పరిమితం కాకుండా, ఈ సమస్య పరిష్కారం కోసం పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు , ఎమ్మెల్యేల బృందం మరో వారం రోజుల్లో బెంగళూరు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నేరుగా కలవాలని నిర్ణయించుకుంది. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటిని విడుదల చేస్తేనే ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసే అవకాశం ఉంటుంది.

# కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. గత కొన్నేళ్లుగా వేతనాల చెల్లింపులో ఎదురవుతున్న తీవ్ర జాప్యం, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగులందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనాలు అందుతుంటాయి. దీనివల్ల కమిషన్ల పేరిట కొంత మొత్తం కట్ అవ్వడమే కాకుండా, నెలల తరబడి జీతాలు రాక కార్మికులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో మున్సిపాలిటీలు, గురుకులాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య శాఖ , మైనార్టీ సంక్షేమ శాఖల్లో పనిచేసే వేలాది మందికి లబ్ది చేకూరనుంది. నేరుగా ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతుంది.ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రస్తుతం ఏ విధంగానైతే 'ఇంటిగ్రేటెడ్ ్గ÷నాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జీతాలు అందుతున్నాయో, అదే విధానాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా వర్తింపజేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులు సిబ్బంది ఆధార్ కార్డులను వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసే ప్రక్రియను పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు ఇందుకు సంబంధించిన డేటాను కూడా పంపడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, టెక్నికల్ వర్కర్లు గతంలో అనేక కష్టాలు పడేవారు. స్థానిక పన్నులు వసూలైతేనే జీతాలు ఇస్తామనే నిబంధనలతో అధికారులు వారిపై ఒత్తిడి తెచ్చేవారు. టా÷–గ్గ÷ట్లు పూర్తికాకపోతే నెలల తరబడి వేతనాలు ఆగిపోయేవి. దీంతో కార్మికులు తమ నిత్యవసరాల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలయ్యేవారు. ఇప్పుడు ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేయనుండటంతో, పన్నుల వసూళ్లతో సంబంధం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే జీతం వచ్చే అవకాశం ఏర్పడింది.

# జిఎస్టీ వసూళ్లలో 8,8శాతం వృద్ధి

**మార్చిలో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు**

హైదరాబాద్: దేశంలో జిఎస్టీ వసూళ్లు నెలనెలా భారీగా వసూలు అవుతున్నాయి. దీంతో కేంద్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా నమోదయ్యాయి. మార్చి నెలకు గానూ 8.8 శాతం వృద్ధితో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాలు పెరగడం, దిగుమతుల కారణంగా పన్ను వసూళ్లు ఈస్థాయిలో పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలను బట్టి తెలుస్తోంది. గతేడాది మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ.1.83 లక్షలుగా నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాల ద్వారా 5.8 శాతం వృద్ధితో రూ.1.46 లక్షల కోట్ల మేర జీఎస్టీ ఆదాయం సమకూరగా.. దిగుమతుల రూపంలో 17.8 శాతం వృద్ధితో రూ.53,861 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. రిఫండ్ల సర్దుబాటు అనంతరం నికరంగా జీఎస్టీ వసూళ్లు రూ.1.78 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది. 2025–26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి 8.3 శాతం వృద్ధితో జీఎస్టీ వసూళ్లు రూ.22.27 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది.

# ఇరాన్‌పై 800 సార్లు యుద్ధ విమానాల దాడి

న్యూఢిల్లీ: దాదాపు నెల రోజులకు పైగా ఇరాన్, దాని మిత్ర దేశాలపై అమెరికా సహకారంతో ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ దాడులకు సంబంధించిన వివరాలను తాజాగా ఐడీఎఫ్ పంచుకుంది. యుద్ధం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 800 సార్లు తమ యుద్ధ విమానాలు ఇరాన్ పైకి దూసుకెళ్లాయని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ ఫైటర్‌జెట్లు 16వేలకు పైగా బాంబులను జారవిడిచినట్లు తెలిపింది. ఇరాన్ ప్రముఖ నాయకులు, మిలిటరీ కమాండర్లు, హెడ్‌క్వార్టర్లు, అణు స్థావరాలు, ఆయుధ తయారీ కేంద్రాలు, బాలిస్టిక్ క్షిపణి లాంచర్లు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ధ్వంసం చేశాం. యుద్ధం మొదలైన నాటినుంచి 4వేల లక్ష్యాలపై 10వేలకు పైగా దాడులు చేశాం. దాదాపు 16వేల బాంబులను జారవిడిచాం. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన 2వేల మందికి పైగా సైనికులు, కమాండర్లు హతమయ్యారు. కేవలం 40 సెకన్లలోనే 40 మందికి పైగా సీనియర్ అధికారులను అంతమొందించాం అని ఐడీఎఫ్ వెల్లడించింది. మరో 5వేల కొత్త టార్గెట్లను కూడా గుర్తించినట్లు తెలిపింది. ఇరాన్, దాని అనుబంధ గ్రూప్‌లు తమపై బెదిరింపులకు పాల్పడుతున్నాయని, వాటిని అడ్డుకోవడమే తమ లక్ష్యమని ఐడీఎఫ్ పునరుద్ఘాటించింది. మరోవైపు అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా యుద్ధంపై స్పందించింది. ఇరాన్‌లోని భూగర్భ లక్ష్యాలను కూడా ఛేదించినట్లు వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను తాజాగా విడుదల చేసింది.

# అమరావతిపై చర్చలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఏపీ అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సందర్భంగా లోక్ సభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి.1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమాకారులను కాంగ్రెస్ కాల్చిచంపిందని వ్యాఖ్యానించారు. చివరి దశ ఉద్యమంలో కూడా 1200 మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందన్నారు. కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని సాధించుకున్నారన్న కిషన్ రెడ్డి.. సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ కల సాకారమైందన్నారు. అయితే గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారని ఆరోపించారు. ఏపీలో ఏడు ఎయిర్ పోర్టులు ఉంటే.. తెలంగాణలో ఒక్కటే ఎయిర్ పోర్టు ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహార శైలితోనే తెలంగాణకు ఎయిర్ పోర్టులు రాలేదన్నారు. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాలు కలిసి అభివృద్ధిలో ముందుకెళ్లాలని సూచించారు. అన్నదమ్ముల్లాగా అభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. మోడీ అందిస్తున్న చేయూత వల్ల తెలంగాణలో రైలు, రోడ్ల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని అన్నారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీలు అభ్యంతర తెలిపారు. కిషన్ రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించు కోవాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చాలన్నారు. బీజేపీ ఇచ్చిన బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ తెలంగాణకు కేంద్రం బకాయిలు చెల్లించాలనన్నారు. ఏపీ చేపట్టిన బనకచర్లతో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తెలంగాణకు రావాల్సిన 200 టీఎంసీల నీళ్లు ఏపీ డైవర్ట్ చేస్తుందని ఆరోపించారు. బనకచర్లతో వందలాది ఎకరాలు నీట మునుగుతదన్నారు. తెలంగాణ కష్టాల మీద ప్రధాని మోదీ దృష్టిపెట్టాలన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్‌పోర్టు మంజూరు చేయాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్ పోర్టు కోసం రిక్వెస్ట్ చేశామన్నారు.

# మంత్రి పొంగులేటి అక్రమాలపై హౌజ్ కమిటీ కోరాం

హైదరాబాద్: రాష్ట్రంలో జరిగే మైనింగ్ స్కామ్‌ను హరీశ్‌రావు అసెంబ్లీలో ఆధారాలతో సహా బయటపెట్టారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. మైనింగ్ స్కామ్ మీద హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశామని పేర్కొన్నారు. హౌస్ కమిటీ వేయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఏం సమస్య అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై సీఐడీ ఎంక్వైరీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని.. మంత్రి మీద సీఐడీ ఎంక్వైరీ వేస్తే న్యాయం ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. మంత్రిని సీఐడీ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంటుందా అని పాడి కౌశిక్ రెడ్డి అడిగారు. అందుకే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. అయితే దానం నాగేందర్; కడియం శ్రీహరితో ముఖ్యమంత్రి మాట్లాడించారని చెప్పారు. దానం నాగేందర్ నోటికొచ్చినట్లు మాట్లాడి బెదిరించారని తెలిపారు. అన్నం పెట్టిన కేసీఆర్ గురించి కడియం శ్రీహరి తప్పుగా మాట్లాడారని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. కడియం శ్రీహరికి కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు. సిట్టింగ్‌ను కాదని కడియం శ్రీహరికి కేసీఆర్ టికెట్ ఇచ్చారని గుర్తుచేశారు. అందుకే నువ్వు ఏ పార్టీలో ఉన్నావని కడియం శ్రీహరిని అడిగామని తెలిపారు. తనతోపాటు బీఆర్ఎస్ సభ్యులందరూ అడిగారని,ఇది తప్పా అని నిలదీశారు. కాంగ్రెస్ వాళ్ల దగ్గర ఎందుకు కూర్చున్నావని ప్రశ్నించాం.. అది తప్పా అని ప్రశ్నించారు. నువ్వు ఏ పార్టీ పక్షాన మాట్లాడుతున్నావని



కడియం శ్రీహరిని అడిగామన్నారు. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అందరూ నన్ను టా÷–గ్గ÷ట్ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడినందుకు తనను టార్గెట్ చేశారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన ఉద్యోగాలు అడిగినందుకు టార్గెట్ చేస్తున్నావా అని ప్రశ్నించారు. పెన్షన్లు ఎందుకు పెంచలేదని ప్రశ్నిస్తే టార్గెట్ చేస్తున్నావా అని నిలదీశారు. ప్రజల కోసం పోరాడుతున్నందుకే తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎథిక్స్ కమిటీకి కాంగ్రెస్ నేతల తిట్లు కనిపించవా అని ప్రశ్నించారు. దానం తిట్లు ఎథిక్స్ కమిటీకి రావా అని అడిగారు. అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు మాట్లాడిన బూతులు అందరూ చూశారని తెలిపారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌లో ఉంటే కేసీఆర్, హరీశ్‌రావును ఎందుకు విమర్శించారని ప్రశ్నించారు. హామీలపై మేం ప్రశ్నిస్తే మమ్మల్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని బయటపెడితే ప్రభుత్వం స్పందించడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మండిపడ్డారు. మైనింగ్‌పై జరుగుతున్న అవినీతిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. సభాసంఘం వేయాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. నిజమైన నాయకులంటే పార్టీ లైన్‌లో ఉండాలి.. కానీ పార్టీ మారిన మనిషిని మీ భుజాల మీద ఎత్తుకుంటున్నారని మండిపడ్డారు.. తోటి శాసనసభ్యుడిని తిట్టేందుకు మంత్రులకు మైక్‌లు ఇచ్చారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు ఒక్కరైనా స్జబెక్ట్ మాట్లాడారా అని ప్రశ్నించారు. స్వర్ణకారుల కష్టాల గురించి ఒక్కరైనా మాట్లాడారా అని అడిగారు. అవినీతి మంత్రిని, పార్టీ మారిన వ్యక్తిని వెనుకేసుకొచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే మా వెనుకాల కూర్చోవాలి కదా అని ప్రశ్నించారు. కడియం శ్రీహరి వంటి నాయకుడి మీరు వెనుకేసుకొస్తారా అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి ఏ పార్టీ అని మేం తప్పకుండా అడుగుతామని తెలిపారు. తొలిసారి అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్యేలు రాజ్యాంగ విలువలు కాపాడాలని సూచించారు. అసెంబ్లీలో చర్చ చూసి పిల్లలు నవ్వుకుంటున్నారని అన్నారు. సభలో పాలసీల గురించి మాట్లాడుతున్నామా? అని అడిగారు. మనం చర్చించాల్సింది ప్రజల సమస్యల గురించి మాత్రమే అని స్పష్టం చేశారు.

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ: ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం సుమారు రెండు గంటలపాటు దీనిపై చర్చ జరిగింది. తెదేపా, భాజపా, జనసేన, కాంగ్రెస్, వైకాపా, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. లోక్‌సభలో ఆమోదం పొందిన అనంతరం ఈ బిల్లు రాజ్యసభకు వచ్చినట్లు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. గురువారం కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ దీన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మొదలు దాదాపు గంటసేపు బిల్లుపై చర్చ జరిగే అవకాశం ఉంది. చర్చ తర్వాత అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. అమరావతి రైతుల త్యాగం అపారమైందని పలువురు ఎంపిలు అన్నారు. లోక్‌సభలో ఎంపీ మాట్లాడుతూ.. రైతుల త్యాగం ప్రపంచ



చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రైతు భూమి కేవలం ఆస్తి కాదని, అది వారి జీవితంతో సమానమన్నారు. తండ్రికి బిడ్డతో ఉండే అనుబంధం ఎలా ఉంటుందో రైతుకు భూమితో బంధం ఉంటుందని వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం రైతులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి సుమారు 33 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. ఈ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది తెలిపారు. వైసీపీ నేతలు అమరావతిని తక్కువ చేసి మాట్లాడారని మండిపడ్డారు. అమరావతి అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సమయంలో వైసీపీ సభ్యులు వాక్‌అవుట్ చేయడం దురదృష్టకరమన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను అవమానించినట్లే పలువురు ఎంపిలు తెలిపారు.

# మంగళ్‌హాట్ గోదాముపై దాడి

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరో కల్తీ మాంసం ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు గోదాములపై మెరుపు దాడులు నిర్వహించి సుమారు 10 టన్నుల కుళ్లిన మాంసాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గోల్కొండ టాస్క్‌ఫోర్స్, హెచ్-ఫాస్ట్, జీహెచ్‌ఎంసీ అధికారులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. విశ్వనీయ సమాచారం మేరకు మంగళ్‌హాట్‌లోని గోదాములపై దాడులు నిర్వహించగా, నిల్వ ఉంచిన భారీ మొత్తంలో ఈ కుళ్లిన మాంసం బయటపడింది.ఈ దందా వెనుక అఫ్రోజ్ అనే వ్యక్తి కీలలక సూత్రదారిగా వ్యవహరిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. నిందితుడు జమ్మకశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి చనిపోయిన మేకలను తక్కువ ధరకు తెప్పించి, ఇక్కడ నిల్వచేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కుళ్లిన మాంసాన్ని నగరంలోని వివిధ హోటళ్లు, బిర్యానీ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం.

# చంద్రబాబు కృషి వల్లనే అమరావతి సాకారం

అమరావతి:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కృషి వల్లే రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభలో ఆమోదం పొందిందని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. అమరావతి రైతుల తరఫున సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందినందుకు ప్రధాని మోదీకి సైతం ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం రాజధాని బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ నేపథ్యంతో అమరావతిలో మంత్రి నారాయణ మాట్లాడుతూ.. అమరావతిపై పోరాడి విజయం సాధించిన రైతులకు అభినందనలు తెలిపారు. అమరావతికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా పేరు పేరునా మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి అజేయం.. ఇకపై ఎవ్వరూ ఒక్క ఇంచు కూడా అమరావతిని కదల్చలేరని ధీమా వ్యక్తం చేశారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఆంధప్రదేశ్‌కు రాజధాని లేకుండా ఐదేళ్లపాటు మూడు ముక్కలాట ఆడిందంటూ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని రాష్ట్ర రాజధానిగా శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిందని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ

ప్రభుత్వం ఒక ఉద్యోగం కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 14 వేల ఉద్యోగాలు ఇచ్చిందని మంత్రి ఆనం వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో కొలువుదీరిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ లబ్ధిదారులకు నెలకు రూ.4 వేల చొప్పున నగదు అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు.

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దొంగ నాటకాలను గుర్తించి.. తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. లోక్‌సభలో రాజధాని అమరావతి బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో బుధవారం మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఏపీ రాజధానిగా అమరావతిని రాష్ట్ర ప్రజలంతా ఆమోదించారన్నారు. 33 వేల ఎకరాల భూములను రైతులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఇచ్చారని తెలిపారు. ఆనాడు జగన్ అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మేము అనుకూలమని ప్రకటించారని గుర్తు చేశారు. ప్రధాని మోదీ అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కొల్లు రవీంద్ర తెలిపారు. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ జగన్ చాలా ఘోరాలు, పాపాలు చేశారని వివరించారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 01, మన సాక్షి :**




శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు “30 పోలీస్ ఆక్ట్” అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ 30 పోలీస్ ఆక్ట్ ఏప్రిల్ 30వ వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# సౌకర్యాల కల్పనకు ప్రజలు సహకరించాలి

**గోదావరిఖని,ఏప్రిల్ 01,మన సాక్షి:**



నగర పాలక సంస్థ తరపున ప్రజలకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తామని,ప్రజలు కూడా తమ వంతు భాధ్యతగా చెత్త బయట పడవేయకుండా నగరపాలక సంస్థకు సహకరించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలను కోరారు. వార్డు బాటలో భాగంగా బుధవారం రామగుండం నగర పాలక సంస్థ మూడవ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ , వినాయక నగర్, దొడ్డి కొమురయ్య నగర్ , శ్రీ నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ వడ్లూరి రవి , అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. కార్పొరేటర్ తో పాటు స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నగర పాలక సంస్థ అధికారులు సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి జి సి బి , చైన్ జి సి బి , బాబ్ కాట్ యంత్రాలతో పెద్ద మురుగు నీటి కాలువలో పూడిక తొలగించారు. మేయర్ కాలువ గట్టు పై నుండి అధికారులకు ,సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తూ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. స్థానికంగా ఉన్న హోటళ్ల నిర్వాహకులు కాలువల్లో చెత్త పడవేస్తున్నారని ఫిర్యాదు చేయగా తక్షణమే వారికి నోటీసులు అందజేసి జరిమానా విధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర , ఇ ఇ పి వి రామన్ , డి ఇ ఇ లు అఫ్తాబ్, జగదీష్ , షాభాజ్ , ఎ ఇ లు జమీల్, మీర్, మనోజ్ , చంద్ర మౌళి , రాంజీ , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు మౌనిక , కిషోర్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ఆర్మూర్,ఏప్రిల్ 01,మన సాక్షి:**



ఆలూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్థానిక శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి ఆదేశాల మేరకు మొత్తం 12 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. సకాలంలో తమకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షుడు నాడిశరం మల్లయ్య, మండల ఉపాధ్యక్షులు హరీష్,లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళలతో నృత్యం చేసిన సుహాసిన్ రెడ్డి..!

**శివంపేట,ఏప్రిల్ 01,మన సాక్షి:**



మెదక్ జిల్లా శివంపేట మండలంలోని రూపుల తండా పంచాయతీలో గిరిజనుల ఆరద దైవమైన దర్గా భవాని దసరా వేడుకల్లో జిల్లా గ్రంథాలయం చైర్మన్ సుసిన్ రెడ్డి గిరిజన చిన్నారులతో మహిళలతో నృత్యం ఆట ఆడుతూ ఆనందం పరిచారు ఆ తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ మాలోత్ కిషన్. మాలోతు లక్ష్మణ్. కుటుంబ సభ్యులు దసరా పండుగ వేడుకల్లో పాల్గొని డీజే పాటలతో నృత్యం చేసి ఆనందపరిచారు. ఈ వేడుకల్లో గిరిజన సంఘం నాయకులు లొల్లియ వినోద్. మాలోత్ లక్ష్మణ్, గిరిజన నాయకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**కొడంగల్,ఏప్రిల్ 01, మన సాక్షి:**




కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం పరిధిలో గల గోక పసల్వాద్ గ్రామంలోని హెచ్ సి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి . సతీష్ ఆధ్వర్యంలో స్వపరిపాలన దినోత్సవమును ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్య అధికారి వెంకటస్వామి మాట్లాడుతూ, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని విద్యాబుద్ధులు నేర్పే గురువులుగా మారి అలరించడం జరిగిందని అన్నారు. పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు జరపటం వలన విద్యార్థులకు విద్యావ్యవస్థ పై మంచి అవగాహన వస్తుందని విద్యార్థులలో విద్య పట్ల ఉత్సాహం పెరుగుతుంది అని ఆయన తెలిపారు. అదేవిధంగా గురువులైన విద్యార్థులను మెచ్చుకోవడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురుంచి తల్లితండ్రులకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండలం ఎంఈఓ వెంకటస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ. సతీష్, ఉపాధ్యాయుల బృందం,అరుణ, గ్రామ పెద్దలు ,విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు

**శివంపేట,ఏప్రిల్ 01,మన సాక్షి:**



శివంపేట మండలంలోని సెకండ్లాపూర్ శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం స్వామి వారిని దర్శించుకుని పూజలు చేసిన నరసాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మండల సహకార సంఘం మాజీ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి. పిలుట్ల గ్రామ సర్పంచ్ మురళి గౌడ్. నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా. స్వామి వారి ఆశీస్సులు పొందారు సర్పంచ్ దొంతి రెడ్డి అరుణ రెడ్డి. మాజీ చైర్మన్ డి రామచంద్ర రెడ్డి. ఆలయ ప్రధాన అర్చకులు ధనంజయ శర్మ. నిర్వాహకులు నరసింహారెడ్డి వారిని శాలువలతో ఘనంగా సన్మానించారు.స్వామి వారిని దర్శించుకున్నారు ఆలయ నిర్వహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## భగవద్గీత పోటీలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ




**గోదావరిఖని,ఏప్రిల్ 01,మన సాక్షి:**

అంతర్జాతీయ సంస్థ ఇస్కాన్ ఇటీవల నిర్వహించిన ప్రపంచ స్థాయి ‘భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్’లో కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో పాఠశాలలకు చెందిన 8వ తరగతి విద్యార్థి రాకం రిశ్విక్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించి ప్రశంసలందుకున్నాడు. గత నెల ఫిబ్రవరి 3న ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ ‘భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్’ పోటీలో జిల్లా వ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా.. ఈ పరీక్షలో 95 శాతం కంటే అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జూమ్ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించి జిల్లా స్థాయి ప్రతిభావంతులను ఎంపిక చేశారు. ప్రతిభ కనబరిచి జిల్లా సెకండ్ టాపర్ గా నిలిచిన రాకం రిశ్విక్ కు ఇస్కాన్ సంస్థ ప్రతినిధి ప్రేమ్ రాజ్ చైతన్య, రిశ్విక్‌కు బహుమతిగా సైకిల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. అలాగే స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పోటీలో ప్రతిభ కనబరిచి విద్యార్థులు తల్లిదండ్రులకు, పాఠశాలకు, గోదావరిఖనికి మంచి పేరు తీసుకొచ్చారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మంజులా శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా నర్సింహ్మా..!

**వెల్దండ,ఎప్రిల్ 01,మన సాక్షి:**



ఇటీవలే కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ బీఆర్ఎస్ వెల్దండ మండల కమిటీ ప్రకటించాడు. అందులో భాగంగానే బిఆర్ఎస్ పార్టీకి అనుబంధ సంస్థగా పనిచేసే బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా చెరుకూరు గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పురుగుల నరసింహ ముదిరాజ్ ప్రకటించారు. బీసీ సెల్ మండల అధ్యక్షులుగా ప్రకటించినందుకు ఆయన మాట్లాడుతూ.. నిబద్ధతగా పని చేసినందుకుగాను ఈ పదవి వచ్చిందని,ఇందుకు మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ కు, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు విజితా రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం

**వెల్దండ,ఎప్రిల్ 01,మన సాక్షి:**



వెల్దండ మండలం అజాలాపురం గ్రామానికి చెందిన కోర్వార్ మొగులయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు , రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తక్షణ ఆర్థిక కసహాయంగా రూ. 3 వేల రూపాయలు బీఆర్ఎస్ నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు , సర్పంచ్ సిద్ధగోని రమేష్ గారు . కేషమోని గణేష్ .కొప్పుల రవి గౌడ్. గోరెట్ల రమేష్ . కాలే బీరయ్య. నిరంజన్.మల్లేష్. జంగయ్య మొగులయ్య . రామచంద్రయ్య. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి..పటిష్ట బందోబస్తు

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 01, మన సాక్షి :**



హనుమాన్ జయంతి సంద ర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 62 హనుమాన్ శోభాయాత్రలు నిర్వహించబడుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. హనుమాన్ శోభాయాత్రల సందర్భంగా ప్రధాన చౌరస్తాలు, సున్నిత ప్రాంతాల్లో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతర పెట్రోలింగ్ నిర్వహించేందుకు పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు.

## న్యాయవాదుల పరిరక్షణ చట్టం పట్ల హర్షం

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 01, మన సాక్షి :**



న్యాయవాదుల పరిరక్షణ చట్టం తీసుకురా వడం పట్ల నారాయణ పేటబార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్,ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి మాట్లాడుతు గత కొన్నేళ్లుగా న్యాయవాదులు న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కర్ణాటక,గుజరాత్ రాష్ట్రాల్లో అమలవుతున్న అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఒక మంచి సంకల్పంతో ఆదివారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం బిల్లును చట్టముగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చట్టం తీసుకురావడానికి సహకరించిన ముఖ్యమంత్రి, మంత్రులు,అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకకు పేటకు చీకోటి ప్రవీణ్ రాక

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 01 మన సాక్షి :**



నారాయణపేట జిల్లా కేంద్రం లో హనుమాన్ జయంతి సందర్భంగా ఈ నెల 2న సాయంత్రం బారంబావి నుంచి నిర్వహించనున్న వీర హనుమాన్ శోభాయాత్రకు ముఖ్య అతిథిగా చికోటి ప్రవీణ్, మదన్ గుప్తా హాజ రవుతున్నట్లు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకు లు కన్న శివకుమార్, ప్రవీణ్, శ్రవణ్, ప్రకాష్ భట్టాడ్, సందీప్ తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గురువారం సాయంత్రం నిర్వ హించే వీర హనుమాన్ శోభా యాత్రకు జిల్లా కేంద్రంలోని అన్ని వార్డుల నుంచి, బస్తీల నుంచి పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. శోభాయాత్ర అనంతరం గొడుగు గేరీ హనుమాన్ మందిరం వద్ద సభ ఉంటుందన్నారు. కాషాయ ధ్వజాల తో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామ సభలు తప్పనిసరిగా నిర్వహించాలి

**వెల్దండ,ఎప్రిల్ 01,మన సాక్షి:**



మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీవో ఈసం కృష్ణయ్య సూచించారు. బుధవారం వెల్దండ మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో తేదీ 2 ఏప్రిల్ 2026 గురువారం రోజున గ్రామ సభలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గ్రామసభ ప్రారంభంలోని రాష్ట్ర గీతాలాపన చేసి, సీఎం సందేశాన్ని చదివి వినిపించాలన్నారు. ప్రత్యేక అధికారులు సూచించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ భీష్మ కార్తీక్ కుమార్, ఎంఈఓ చంద్రుడు నాయక్, ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, పర్యవేక్షకులు మోహన్ లాల్, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# బస్టాండ్‌లో హోంగార్డుకు దొరికిన బంగారు ఉంగరం

## నిజాయితీగా ఎస్ఐకి అప్పగింత

**అందోలు, ఏప్రిల్ 01,మన సాక్షి:**



జోగిపేట ఆర్టీసీ బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు తోడేటి ధర్మేందర్‌కు బుధవారం అరతులం బంగారు ఉంగరం (రూ.70వేల విలువ) లభించింది. తనకు దొరికిన ఉంగరాన్ని నిజాయితీగా హోంగార్డు ఎస్ఐ దుర్గయ్యకు అప్పగించారు. ఈ బంగారం ఎవ్వరిదని ఆరా తీయగా ఇద్దరు మహిళలు తనదేనంటూ హోంగార్డు వద్దకు వచ్చారు. ఉంగరం ఎలా ఉంది? దానికి ఎన్ని రాళ్లు ఉన్నాయి..ఏ ఆకారంలో ఉందంటూ ప్రశ్నించి వీటన్నింటికి స్టేషన్‌కు వచ్చి సమాదానం ఇచ్చి ఉంగరాన్ని తీసుకువెళ్లాలని సూచించారు. దీంతో ఆ ఇద్దరు మహిళలు వెనక్కి వెళ్లి పోయారు. ఎలాగైన బంగారు ఉంగరాన్ని కాజేద్దామనుకున్న మహిళలను స్టేషన్‌కు రావాలని కోరడంతో భయపడి వెళ్లిపోయారు. దీంతో చాలా సంవత్సరాలుగా బస్టాండ్‌లో విధులు నిర్వహించే హోంగార్డు ధర్మేందర్ పలు సార్లు బస్టాండ్‌లో లభించిన వస్తువులను భాదితులకు అప్పగించడమే కాకుండా ప్రయాణీకులకు ఎన్నో రకాలుగా సహకరించిన సందర్భాలున్నాయి. డ్యూటీనే నమ్ముకొని పనిచేస్తున్న హోంగార్డు నిజాయితీకి పోలీసు అధికారులు, ఆర్టీసీ సిబ్బంది అభినందించారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలకు సహకరించాలి

**సూర్యాపేట,ఏప్రిల్ 01,మన సాక్షి:**



మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.ఏప్రిల్ నెలలో నిర్వహించు కోనున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల నేపథ్యంలో ఏర్పాట్ల పై బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ముందస్తు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతి సందర్భంగా వారిని ఆదర్శంగా తీసుకొని వారి సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.మహనీయుల చరిత్ర అందరికీ తెలిసేలా విద్యా సంస్థల్లో వ్యాచరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు.ప్రణాళిక బద్దంగా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా కార్యక్రమం జరుగు ప్రదేశంలో మంచినీరు, టెంట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లాకు మంజూరైన 03 యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పనులు పురోగతిలో ఉన్నాయని, వారం వారం పనుల పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, నరసింహారావు నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, జేడి బిక్షం, ఈద ప్రవీణ్, వల్దాసు లక్ష్మీ శ్రీనివాస్, పడిదల సైదులు, ఇందు శ్రీ అనిల్ ములకలపల్లి రాములు, నెమ్మది వెంకటేశ్వర్లు, దున్న శ్యామ్, వల్లపట్ల దయానంద్, కోట గోపి, బొజ్జ సైదులు,చింత బాబు పాల్గొన్నారు.

# సర్వే చేయించుకోవాలి

**మందమర్రి,ఏప్రిల్ 01,మన సాక్షి:**




మందమరి మండలపరిధిలోని క్యాతన్ పల్లి, తిమ్మాపూర్ గ్రామం గుండా ఎన్ హెచ్ 63 జాతీయ రహదారి వెళు ్తన్నందున రైతులు తమ తమ భూములు కోల్పోతున్న వారి భూమిని పరిశీలించి ఎవరి .ఎవరి భూమి ఎంత కోల్పోతున్నారో సర్వే చేయడం జరిగింది. అట్టి సర్వే లో సుమారు ఇంకా 23 మంది భూ యజమానులు ఇప్పటివరకు భూమి కోల్పోతున్న బాధితులు తమ భూమిని క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బందికి చూపించలేదు. కావున రైతులు,భూమి కొనుగోలుదారులుఅధికారులకు. సహకరించి రెవెన్యూ కార్యాలయం తహసిల్దార్ మందమర్రి సర్వేయర్ ను సంప్రదించి భూమి కోల్పోతున్న యజమానులు భూమి సర్వే చేయించుకోగలరని మండల తహసిల్దార్ సతీష్ కుమార్ ఒకప్రకటనలో పేర్కొన్నారు.

## స్మశాన వాటికను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ..!



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడా స్మశాన వాటికను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బుధవారం మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్ రవీందర్ ముదిరాజు లతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ స్మశాన వాటికను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణం మరియు పునరుద్ధరణ చేపడతామని పేర్కొన్నారు. స్మశాన వాటికను సకల సదుపాయాలతో, సుందర వాతావరణంతో మహాప్రస్థానం తరహాలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అంత్యక్రియలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించుకునేందుకు అనుకూల వాతావరణం కల్పించడం లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దేశ్వర స్వామి శిఖరం శోభయాత్ర

**కంగ్టి, ఏప్రిల్ 01, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంగ్టి లో శ్రీ సిద్దేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. బుధవారం సాయంత్రం సిద్దేశ్వర మఠం వద్ద సిద్ధంగా ఉన్న దేవుని శిఖరానికి పూజలు చేసి గ్రామంలో శోభయాత్ర నిర్వహించారు. పురవీధుల గుండా శిఖరాన్ని భాజా భజంత్రీలు,మంగళ వాయిద్యాలతో పాండురంగ మందిరం వరకు ఊరేగింపు నిర్వహించారు. జాతరలో భాగంగా బుధవారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఆలయ శిఖరం ఎక్కించే కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, ఆలయ చైర్మన్ దారం వెంకన్న, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**శివంపేట, ఏప్రిల్ 01,మన సాక్షి:**



కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడ్డ గ్రామాలను అభివృద్ధి చేయడం కోసమే సిసి రోడ్లను భూమి పూజ నిర్వహించడం జరిగిందని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు శివంపేట మండలంలోని సికింద్రా పూర్. గ్రామంలో గ్రామ సర్పంచ్ దొంతి రెడ్డి అరుణ రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ దొంతి రెడ్డి అరుణ రెడ్డి తో కలిసి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంతి రెడ్డి అరుణ రెడ్డి ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి. మండల సహకార సంఘ మాజీ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి గోమారం సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి మాధవరెడ్డి. మాజీ సర్పంచులు నీరుడు సత్యనారాయణ కాషా ఆంజనేయులు చారి. వెంకటేష్ గౌడ్. మాజీ దేవస్థానం చైర్మన్ డి రామచంద్ర రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో పెన్షన్ల పంపిణీ

**రామసముద్రం,ఏప్రిల్ 01,మన సాక్షి:**



?రాజంపేట నియోజకవర్గ ఇన్-చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ?ఈరోజు ఉదయం రాజంపేట టౌన్ సాతుపల్లి (13వ వార్డు) లో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల కష్టాలను గుర్తించి, పెన్షన్ మొత్తాన్ని పెంచి నేరుగా ఇంటికే అందిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి దార్శనికతతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పాలన సాగుతోందని కొనియాడారు.?ఈ కార్యక్రమంలో చమర్తి జగన్మోహన్ రాజు తో పాటు ఏఎంసీ చైర్మన్ శ్రీ గన్నె సుబ్బ నరసయ్య , టౌన్ ప్రెసిడెంట్ శ్రీ దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు సీనియర్ నాయకులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు , సింగిల్ విండో మెంబర్ పరశురాం,యువ నాయకులు ఆర్ సతీష్ , బూత్ కన్వీనర్ జడ శివకుమార్, కో క్లస్టర్ కట్ట సునీల్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.19.87 లక్షలకు పలికిన తైబజార్ వేలం

**ఆమనగల్లు, ఏప్రిల్ 01, మన సాక్షి:**



ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన తై బజార్ వేలం రూ.19.87 లక్షలకు పలికింది. సర్కారు వారి పాట రూ.19. 85 లక్షల ఉండగా వేలం పాటలో రూ.19.87 లక్షలకు మున్సిపాలిటీకి చెందిన జెనిగిల గిరి తైబజార్ నిర్వహణను దక్కించుకున్నారని కమిషనర్ శంకర్ నాయక్ తెలిపారు. ఈ వేలం పాటలో 18 మంది పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆఫీసర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

# చందానగర్‌లో అయ్యప్ప జన్మ నక్షత్ర పూజలు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 01,మన సాక్షి:**



చందానగర్‌లోని జగద్గురు శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం (ఉత్తర ఫల్గుణి) సందర్భంగా నిర్వహించిన పూజా మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ,మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీనివాస్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిరియాల ప్రీతమ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రఘునాథ్ రెడ్డి , అలాగే ప్రసాద్ గురుస్వామి , ఆలయ కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**వేములపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**



వ ం ం డ ల ం లో ని రావులపెంట గ్రామానికి చెందిన ఇంద్రపల్లి విక్రమ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మృతుని కుటుంబానికి బాసటగా బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లా గోవర్ధన్, మాజీ ఉప సర్పంచ్ తరి సైదులు, బిఆర్ఎస్ నాయకులు కత్తుల సైదులు, ఇంద్రపల్లి నరేష్, సైదులు, వెంకన్న తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**అనంతగిరి,ఏప్రిల్ 01,మన సాక్షి:**



తెలంగాణా శబరిమల అనంతగిరి అయ్యప్ప సన్నిధిలో 2026 సంక్రాంతి పండగ నుండి ప్రారంభం అయిన ప్రతి బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఈరోజు అయ్యప్ప పుట్టినరోజు సందర్భంగా పన్నెండవ 12వారం, మొఘలాయికోట వాస్తవ్యులు సింగారెడ్డి వీరమ్మ కుమారుడు నారాయణ రెడ్డి,కుటుంబ సభ్యులూ దాతలుగా వ్యవహారించినారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న భక్తులు, స్వామిని దర్శించి,అన్నప్రసాదం స్వీకరించినారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పందిరి వీరయ్య,కొండపల్లి వేణు గోపాల్రావు ,కొండపల్లి కిషన్ రావు, ఐతబోయిన వెంకటేశ్వర్లు, పొనుగోటి కనకయ్య, పి. నరసింహా రావు, దొంతగాని శంకర్ తదితర భక్తులు పాల్గొన్నారు..

# ఇటుక బట్టిలో చిన్నారులకు టేక్ హోమ్ రేషన్

**ధర్మారం, ఏప్రిల్ 01,మన సాక్షి:**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక రెండవ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఉదయం మూడేళ్ళలోపు వయసు గలిగిన ఇటుకబట్టి కార్మికుల పిల్లలు నలుగురికీ టేక్ హోమ్ రేషన్ పౌష్టికాహారాన్ని గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ అందించారు.అలాగే ఒక గర్భిణీని మరియు ఒక ప్రీ ప్రైమరి పిల్లవాడిని అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న పిల్లలకు, బాలింతలకు, గర్భినులకు మంచి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాళ్ళను, పాలు, బాలామృతం, గుడ్లను అందిస్తుందని అర్హులైన ప్రతీ ఒక్కరూ క్రమం తప్పకుండా తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. అలాగే ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపి ప్రీ ప్రైమరి విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు కృషిచేయాలనీ కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్ కు నూతన మూత్రశాలల మంజూరికి అధికారులతో మాట్లాడి మంజూరు చేయిస్తానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అక్కపెల్లి వినోద,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,ఉపాధ్యాయులు శ్రీలత, శారద, సునిల్, అరుణశ్రీ, ఆశా కార్యకర్తలు జలజ, సరిత, మమత , కనకదుర్గ బ్రిక్స్ నిర్వాహకులు బద్దం మోహన్ రెడ్డి, ఏలేటి లచ్చిరెడ్డి,ఆయా తొర్తి మల్లమ్మ,తల్లిదండ్రులు,విద్యార్థులు,ఇటుకబట్టి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**ఆమనగల్లు, ఏప్రిల్ 01, మన సాక్షి:**




ఆమనగల్లు లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించార.ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలో భాగంగా స్కూల్ చైర్మన్ చుక్క అల్లాజీ గౌడ్ మాట్లాడుతూ యూకేజీ 5వ తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్కూల్స్ కీ ఏ మాత్రం తక్కువ కాకుండా మా బడ్జెట్ పాఠశాలలో ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఈ పట్టా అందుకున్న విద్యార్థులను ఉద్దేశించి భవిష్యత్ లో కూడా వచ్చిన అవకాశాలను అంది పుచ్చుకొని మంచి స్థాయిలలో ఉండాలన్నారు.ఈ వేడుకల్లో భాగంగా ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ ప్రధానం చేసి, గ్రాడ్యుయేషన్ డ్రెస్ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు ఫోటో స్టేషన్లో పాల్గొన్నారు.ఇందులో యూకేజీ విద్యార్థులు 85 మంది 5వ తరగతి విద్యార్థులు 45 మంది పాల్గొన్నారు. ఈ వేడుకకు హాజరు అయిన తల్లితండ్రులు వారి చిన్నారుల గ్రాడ్యుయేషన్ వేడుకలను తిలకించి ఆనందపడ్డారు. ఈ కార్యక్రమంలో లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ చైర్మన్ చుక్క అల్లాజీ గౌడ్, అకాడమిక్ అడ్వాయిసర్ జిల్లెల్ల సుదర్శనరెడ్డి, కరెస్పాండెంట్ జిల్లెల్ల సుజాతరెడ్డి, డైరెక్టర్ చుక్క సావిత్రి, ప్రిన్సిపాల్ చెన్నయ్య, వైస్ ప్రిన్సిపాల్ హైమావతి మరియు శ్రీజన్య,ఉపాధ్యాయులు శివలింగం, శర్మ, శ్రీశైలం, యాదయ్య, నవ్య, మమత, మౌనిక, దీప్తి, తేజ, వీరమణి, నాగమణి పాల్గొన్నారు.

# గంజాయి వ్యసనం..యువత భవిష్యత్తు పై తీవ్ర ప్రభావం

**తుర్కపల్లి, ఏప్రిల్ 01,మన సాక్షి:**



"గంజాయి వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేస్తుంది. యువత గంజాయికి పూర్తిగా దూరంగా ఉండాలి. గంజాయి వినియోగించే వారిపై మాత్రమే కాకుండా, అమ్మే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటాం" అని తుర్కపల్లి ఎస్సై తక్కియుద్దీన్ హెచ్చరించారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామ శివారులో అక్రమంగా గంజాయి రవాణా జరుగుతుందనే విశ్వసనీయ సమాచారం అందడంతో, ఎస్సై తక్కియుద్దీన్ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. మాదాపురం గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి వద్ద ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించగా, వారి వద్ద సుమారు 200 గ్రాముల గంజాయి లభ్యమైంది. అరెస్టైన నిందితులు కలకత్తా నుండి గంజాయి కొనుగోలు చేసి మాదాపురం గ్రామానికి రవాణా చేసి విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఒగ్గు బాబు, జూకంటి సత్యం, ఒగ్గు నవీన్ కుమార్, జూకంటి శివకుమార్, దిరావత్ దేవేందర్‌లను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుండి 200 గ్రాముల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, నాలుగు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో తుర్కపల్లి మండల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోవింద పెరుమాళ్ల కళ్యాణ మహోత్సవం





**మిర్యాలగూడ, మార్చి 31, మన సాక్షి :**

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి సంకల్పంతో వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు నిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మి యాగంలో భాగంగా బుధవారం శ్రీ భూ, గోదా సమేత గోవింద పెరుమాళ్ళకు అంగరంగ వైభవంగా ముత్యాల తలంబ్రాలతో కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం నిర్వహించే శ్రీ మహాలక్ష్మి యాగంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి గందె రాము, బండారు కుశలయ్య, రేపాల పురుషోత్తం రెడ్డి, గుండా నాగరాజు, మారం శ్రీనివాస్, చీదెళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**వెల్దండ, ఏప్రిల్ 01,మన సాక్షి :**



గ్రామ పంచాయితీ అభివృద్ధి పై బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో,వెల్దండ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచి యెన్నం భూపతి రెడ్డిలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వంగా కలిశారు. అనంతరం వారు గ్రామానికి సంబంది ంచిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పసునోజు వాణి పురుషోత్తమాచారి, ముదికొండ కవిత రమేష్, గుద్దటి కిష్టయ్య, మసిగుండ్ల వెంకటేష్, మారేపల్లి మంజుల శ్రీనివాస్, నాయకులు కొయ్యల పుల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్, బొక్కల శ్రీనివాస్, పందెం రమేష్ రెడ్డి, రేవల్లి దర్గయ్య, రేవల్లి రాజు, కూన వెంకటయ్య, జంగిలి ఆనంద్ రాజ్ తదితరులు ఉన్నారు.

# జహీరాబాద్ లో ఘోరం..!

## కన్న తండ్రిని హత్య చేసిన తనయుడు

**జహీరాబాద్, ఏప్రిల్ 01,మన సాక్షి:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో కుటుంబ కలహాలు ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. కన్నతండ్రిని భార్య, కుమారుడే దారుణంగా హతమార్చారు. పోలీసుల కథనం ప్రకారం వికారాబాద్ జిల్లా మార్పల్లి మండలం బుచ్చనపల్లికి చెందిన తాజోద్దీన్ (60) కొంతకాలంగా జహీరాబాద్ లోని భరత్ నగర్ లో కూలి పనులు చేసుకుంటూ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. తాజుద్దీన్ కు ఆస్తి పంపకం విషయంలో కుమారుడు భార్యతో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే బుధవారం కుటుంబ సభ్యులు తాజుద్దీన్ పై దాడికి దిగారు. నిందితులు ముందుగా కళ్ళల్లో కారం చల్లి కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడి తాజుద్దీన్ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న జహీరాబాద్ సీఐ శివలింగం, ఎస్సై వినయ్ కుమార్లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. దాటికి పాల్పడిన భార్య కుమారున్ని అదుపులోకి తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం.

# బెంగళూరు ఐసిటిఎస్ సమ్మర్ స్కూల్‌కు ఎంపిక

**నల్లగొండ, ఏప్రిల్ 01, మన సాక్షి:**




బెంగళూరులోని ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ థియరిటికల్ సైన్సెస్ వారు నిర్వహించనున్న "సమ్మర్ స్కూల్ ఫర్ ఉమెన్ ఇన్ ఫిజిక్స్ 2026" ప్రోగ్రామ్‌కు ఎన్జి కళాశాల ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థినులు వుయ్యాల వీణ గౌడ్,ఎదుళ్ల పూజ రెడ్డి ఎంపికయ్యారు. ఈ అరుదైన గౌరవం పొందిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్,అధ్యాపకులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, జూన్ లో జరిగే ఈ శిక్షణకు దేశ వ్యాప్తంగా 60 మంది ఎంపిక కాగా ఈ ప్రతిష్టాత్మక శిక్షణకు తెలుగు రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) నుండి ఎంపికైన ఏకైక విద్యార్థినులు వీరే కావడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థినులలో వీరు తమ ఫిజిక్స్ (భౌతికశాస్త్రం) నైపుణ్యంతో స్థానం సంపాదించుకున్నారు. టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ పరిధిలోని ఐసిటిఎస్ లో వీరు అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తల పర్యవేక్షణలో భౌతికశాస్త్రంలోని మెళకువలను నేర్చుకుంటారు.వీరి కృషి, పట్టుదల, సైన్స్ పట్ల ఉన్న ఆసక్తి ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అధ్యాపక బృందం కొనియాడింది.తమ విద్యార్థినులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల కళాశాల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో వారు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పరంగి రవికుమార్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ ఫిజిక్స్ డా శ్రీనివాస రెడ్డి ,అధ్యాపకులు మునగాల వెంకట్ రెడ్డి ,డాక్టర్ వి వెంకటేశం, మన్యం వెంకటయ్య , డా. వెల్దండి శ్రీధర్ ,నర్సింగు కోటయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు ,బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల !

పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో అంతుచిక్కడం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్నా అగ్రరాజ్యం అమెరికా పట్టించుకోవడం లేదు. అమెరికా షరతులకు లొంగేది లేదని ఇరాన్ కరాఖండిగా చెప్పడంతో ఎటు వెళుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి ఇలాగే ఉంటే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచంలో తలెత్తే ఆర్థిక సమస్యల గురించి చర్చ మొదలైంది. నెల రోజులు దాటిన యుద్ధంతో చమురు నుంచి ఆహారం వరకు ప్రభావితం అవుతున్నాయి. అమెరికాకు మంగళవారం నాటి వరకు 36 బిలియన్ డాలర్లకు పైగా నష్టం జరిగింది. ప్రతి సెకనుకు 11,574 డాలర్లు ఖర్చు అవుతున్నాయి. ట్రంప్‌కు వ్యతిరేకంగా అమెరికాలో గడచిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు అక్కడి కార్మికవర్గం ప్రదర్శనలు చేశారు. ఎవరినైనా అదుపులోకి తెచ్చుకోవాలంటే అంతర్జాతీయ సూత్రాలను పక్కన పెట్టు, జనం మీద బాంబులు వేసి చంపు, దేశాలను నాశనం చేయి, అప్పుడు జనం నిరాశతో లొంగిపోతారనే అమెరికా అనుసరిస్తున్న విధానం ప్రపంచ దేశాలకు గుదిబండగా మారాయి. అమెరికా అడుగుజాడల్లో నడుస్తున్న ఇజ్రాయిల్ కూడా రెచ్చిపోవడం దారుణం. ఇదే క్రమంలో భారత ఆర్థిక వ్యవస్థ దిగజారుతుండటం ఆందోళనకరం. మన ఆర్థిక వ్యవస్థ త్వరలోనే ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకుంటుందన్న మోడీ లక్ష్యానికి గండిపడినట్లే. ఎందుకంటే మన ఆర్థిక వ్యవస్థ కూడా ప్రపంచ దేశాల మీద ఆధారపడి నడుస్తోంది. దీనికితోడు చమరు దిగుమతులపై ప్రభావం కారణంగా దేశంలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారయ్యింది. చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ 95కి పడిపోయింది. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చేనాటికి 2013లో డాలర్‌తో రూపాయి విలువ పోలిస్తే 62గా ఉండేది. రూపాయి విలువ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందని అప్పట్లో నిర్మలా సీతారామన్, మోడీ విమర్శించారు. ఇప్పుడు అంతా బాగుందని పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి ప్రకటించడం విడ్డూరం. డాలర్ పడిపోతున్న సమయంలో సైతం రూపాయి విలువ దిగజారడం, ఆసియా లోనే అత్యంత అధ్వాన స్థితికి చేరుకోవడం కేంద్రం వైఫల్యాన్ని చాటిచెప్పేదే. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ఆర్థిక సూచీల వృద్ధి మందగించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తన తాజా నివేదికలో ప్రకటించింది. వాస్తవానికి యుద్ధం ప్రారంభానికి ముందే మన ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర స్థితిలో ఉంది. దేశీయ ముడి చమురు పరిశ్రమ గత 24 నెలల్లో 20 నెలలు కుంచించుకుపోయింది. ప్రస్తుత ఎల్‌పిజి, పెట్రో ఉత్పత్తుల సంక్షోభానికి, తద్వారా ఆర్థిక రంగానికి ముప్పుగా పరిణమించిందనేది నిర్వివాదాంశం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రెండంకెల స్థాయిలో క్షీణిస్తున్నాయి. ఎగుమతులు గత కొన్ని నెలలుగా 5 శాతం నుండి 7 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేస్తున్నాయి.సరుకుల ఎగుమతులు 0.8 శాతం పతనమై 36.61 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పశ్చిమాసియా సంక్షోభం, అమెరికా విధిస్తున్న

కొత్త టారిఫ్‌లు భారత తయారీ రంగానికి, ముఖ్యంగా ఐటి, ఫార్మా ఎగుమతులకు గొడ్డలి పెట్టుగా మారాయి. ఉత్పత్తికి డిమాండ్ తగ్గిపోయిందని ఈ గణాంకాలన్నీ చెబుతూనే ఉన్నాయి. కేంద్రం చెబుతున్నట్టు 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశ జిడిపి కనీసం 8 నుండి 9 శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయాలి. వాస్తవంగా 5 శాతానికి మించదనేది నిపుణుల వాదనగా ఉంది. స్టాక్ మార్కెట్‌కు ఈ యేడాది 'బ్లాక్ ఇయర్'గానే మిగిలిపోయింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. విదేశీ పెట్టుబడిదారులు గత ఏడాది కాలంలో రూ.1.80 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం మార్కెట్లను అగాథంలోకి నెట్టేసింది. పశ్చిమాసియాలో అమెరికా- ఇజ్రాయిల్ రుద్దిన యుద్ధం మనదేశాన్ని గణనీయంగా దెబ్బతీసింది.ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సామాన్యుల జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి.

# రిటైల్ కోర్సులో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఇంటర్న్‌షిప్




**నడిగూడెం, ఏప్రిల్ 01,మన సాక్షి :**

మండలంలోని కరివిరాల ఆదర్శ పాఠశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా రిటైల్ కోర్సులో ఇంటర్న్‌షిప్ చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రయోగపూర్వక పరిజ్ఞానంతో పాటు సర్టిఫికేట్, ఉపకార వేతనం లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌కు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ట్రైనర్ మధు పర్యవేక్షిస్తున్నారు.

# బడిబాట విజయవంతం చేయాలి

**అర్వపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**




విద్యార్థులందరూ పాఠశాలల్లోనే ఉండాలి ప్రతి ఒక్కరూ ఉన్నతమైన సదువులు చదువుకోవాలని ప్రభుత్వ ఉద్దేశం ఆ కార్యక్రమాన్ని మనందరం విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి బాలు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలలో చదువుకోవాలని వారికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీదేవి, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, భూపతి స్వరూప శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు మధుకర్, విమల శోభారాణి, రేణుక, శైలజ, లతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు జిల్లా అధ్యక్షుడు మల్లేష్ పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ కు ఘనంగా సన్మానం



**తుంగతుర్తి,ఏప్రిల్ 01, మన సాక్షి:**

తుంగతుర్తి మండల పరిధిలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులు వాసవి క్లబ్ సేవ సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులంతా మొదటిసారి సూర్యాపేట మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్యవైశ్య ముద్దుబిడ్డ పేదల పెన్నిధి నేను సైతం అంటూ సూర్యాపేట మున్సిపాలిటీ చైర్మన్గా నిలబడి పార్టీలకు అతీతంగా సేవను అందిస్తానని సహృదయ మున్సిపల్ చైర్మన్ నివేదిత లక్ష్మి ది మొట్టమొదటిసారి చైర్మన్గా గెలిచిన శుభ సందర్భంగా మేము వారికి అభినందనలు తెలిపి వారికి ఘనంగా సాలువాలు బోగీలతో శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు వాసవి క్లబ్ సేవా సమితి తుంగతుర్తి ఆర్యవైశ్య సంఘ జిల్లా నాయకులు తాడికొండ సీతయ్య ఈగల లక్ష్మయ్య బండారు దయాకర్ పోలవరపు సంతోష్ ఈగ నాగన్న బుద్ధ వీరన్న తల్లాడ కేదారి నారాయణ గోపవరపు సత్యనారాయణ.ఓరుగంటి సుభాష్ శ్రీనివాస్ గుండా శ్రీనివాస్.శరీరాల మల్లన్న ఈగ శ్రీనివాస్ ఈగ సత్తయ్య తాళ్ల పెల్లి సోమన్న రాజేంద్రప్రసాద్ గుప్తా.పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో ఫైర్ స్టేషన్ నిర్మించాలి

**తుంగతుర్తి,ఏప్రిల్ 01, మన సాక్షి:**

తుంగతుర్తి మండల పరిధిలో గత కొన్ని సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న ఫైర్ స్టేషన్ ఇప్పటికి నెలకొల్పాక పోవడంతో పలు గ్రామాల ప్రజలు రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నమన్నారు.సిపిఎం జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో పది సంవత్సరాల నుండి మా మండలానికి ఫైర్ స్టేషన్ ఇవ్వాలని ఎన్నోసార్లు వినతి పత్రాలు ఎమ్మెల్యేలకు ఇచ్చిన జిల్లా కలెక్టర్లకు మండల తాసిల్దార్ కేంద్రాల వద్ద ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పటికీ మా మండలానికి ఫైర్ స్టేషన్ లేక చాలా దూర ప్రాంతాల నుండి సూర్యాపేట జిల్లా నుండి ఇక్కడ ప్రమాదం జరిగినప్పుడు మా ప్రాంత వాసులు ఫోన్ చేసి రప్పించే వరకు ఒక గంట సమయానికి పైగానే కావడంతో ఇక్కడ ఇండ్లు గడ్డివాములు పూర్తిగా ఖాళీ బూడిదవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బోరు బావుల వద్ద విద్యుత్ కేబుళ్ల చోరీ..!

**రామసముద్రం,ఏప్రిల్ 01,మన సాక్షి:**

రామసముద్రంమండలం మినికి పంచాయతీ రాగిమాకులపల్లి గ్రామంలో కేబుల్ దొంగలు రెచ్చిపోతున్నారు. రాత్రి వేళల్లో వ్యవసాయ పొలాల్లోని 10 బోరు బావుల వద్ద ఉన్న విద్యుత్ కేబుళ్లను గుర్తుతెలియని వ్యక్తులు కత్తిరించి ఎత్తుకెళ్తున్నారు. ఒకే రాత్రి వరుసగా దొంగతనాలు జరుగుతుండటంతో రైతులు వేల రూపాయల ఆస్తి నష్టాన్ని చవిచూస్తున్నారు. కేబుళ్లు పోవడంతో పంటలకు నీరు అందక ఇబ్బందులు పడుతున్నామని, పోలీసులు స్పందించి గస్తీ పెంచాలని అన్నదాతలు కోరుతున్నారు.

# లక్ష్యాలను చేరుకున్న రైల్వే ఉద్యోగులు

**సికింద్రాబాద్,ఏప్రిల్ 01, మన సాక్షి:**



లాలాగూడ రైల్వే క్యారేజ్ వర్క్ షాప్ అధికారులు, సూపర్వైజర్ల, సిబ్బంది కృషితోనే రైల్వే బోర్డు అద్భుతమైన విజయం సాధించిందని ఎస్ సి ఆర్ ఈ ఎస్ లాలాగూడ వర్క్ షాప్ డివిజన్ సెక్రెటరీ అరుణ్ కుమార్ పేర్కొన్నారు.రైల్వే బోర్డు లక్ష్యాలను (2025-26) సంవత్సరంలో సుమారు రెండు వేల కోచ్ లను తయారుచేసి విజయం సాధించడంలో లాలాగూడ వర్క్ షాప్ అధికారులు, సూపర్వైజర్లు, సిబ్బంది అందించిన కృషి అభినందనీయమనీ అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం లాలగూడా వర్క్ షాప్ లో 2025,2026 సంవత్సరంలో లక్ష్యాలను చేరినందుకు గాని వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అరుణ్ కుమార్ మాట్లాడుతూ లాలగూడ రైల్వే వర్క్ షాప్ లో ప్రతి ఉద్యోగి అంకితభావం,నిబద్ధతతో పని చేయడంతోనే ఈ అద్భుతమైన విజయం సాధించ గలిగారని అన్నారు.అదే విధంగా సి డబ్ల్యూ ఎమ్ సుమనా, డిప్యూటీ సిఎంఈ మురళి వికాస్ దూబే,డిప్యూటీ సి ఈ,ఏ డబ్ల్యు ఎం, సూపర్వైజర్లు కార్మికులు అందించిన నిరంతర మద్దతు,మార్గదర్శకత్వం ప్రోత్సాహానికి ఎస్ సి ఆర్ ఈ సంఘ్ కృతజ్ఞతలు తెలుపుతుందని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో లాలాగూడ ఏస్ చి ఆర్ ఈ ఎస్ చైర్మన్ ఆదమ్ చంద్రశేఖర్,డిప్యూటీ డివిజనల్ సెక్రెటరీ మాడిశెట్టి నరేష్,సిడబ్ల్యుసి మెంబర్ చంద్రకళ, సంఘ ఆఫీస్ బేరర్స్ బీసీ మెంబర్స్ ఆక్టివ్ మెంబర్స్ మహిళా మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపిడిఓగా ప్రవీణ్ కుమార్ కు పదోన్నతి

**రామసముద్రం,ఏప్రిల్ 01,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ కు డిప్యూటీ ఎంపిడివో గా పదోన్నతి లభించింది. ఈ విషయాన్ని ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ తెలిపారు. ఎంపిడిఓ మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందిదని త్వరలో జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి( జడ్పి సి ఈ వో )నుంచి పోస్టింగ్ ఆదేశాలు జారీ కావడం జరుగుతుందన్నారు.

## విద్యా సామాగ్రి అందజేత

**రామసముద్రం,ఏప్రిల్ 01,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో స్వర్ణ రథంషెడ్యూల్ ప్రకారం ప్రతి పాఠశాల,ప్రతి గ్రామ పంచాయతీలలో కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎంపిడివో లతీఫ్ ఖాన్ తెలిపారు.పాఠశాల గ్రామాల్లోని పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం జరుగుతుందన్నారు. గురువారం నుంచి స్కూల్స్ వద్ద విద్యార్థులు పాతపుస్తకాలను స్వర్ణరథం వద్ద అందజేస్తే, ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం నగదు లేదా విద్యా సామాగ్రి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లో నిల్వ ఉన్నఅట్ట పెట్టెలు,పాతన్యూస్ పేపర్ లు,కాలీడబ్బాలు, పాత్య పుస్తకాలు తీసుకొని నగదు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.

## చిన్నారి దారుణ హత్య..!

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 01, మన సాక్షి :**



నారాయణపేట మండలం అమ్మిరెడ్డిపల్లిలో దారుణం చోటు చేసుకుంది. అల్లారు ముద్దుగా ఉన్న 5ఏళ్ల చిన్నారిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. ఈ సంఘటన బుధవారం తెల్లవారు జామున వెలుగు చూసింది. అమిరెడ్డిపల్లి చెందిన అంజయ్య, శిరీష పొట్టకూటికోసం హైదరాబాద్ కి వలస వెళ్ళారు. వారికి ఇద్దరు కూతుళ్లు ఉండగా చిన్నకూతురు తేజస్రిని నానమ్మ, తాతయ్య దగ్గరే ఉంచి వెళ్ళారు. ఆచిన్నారి రోజు అంగన్వాడి వెళ్ళేది. మంగళవారం రాత్రి నానమ్మ,తాతయ్య దగ్గర ఆరుబయట నిద్రించింది.అయితే చెరువు వద్ద చిన్నారి శవం బుధవారం తెల్లవారు జామున లభించింది. చిన్నారి శరీరంపై ఉన్న బంగారు,వెండి నగలు ఎత్తుకెళ్లారు. సంఘటన స్థలానికి డీఎస్పీ లింగయ్య, సి ఐ శివశంకర్ చేరుకుని విచారణ చేపట్టారు. చిన్నారిని నగల కోసం హత్య చేశారా ఆస్తి తగాదాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రారంభం

**బీర్కూర్,ఏప్రిల్ 01, మన సాక్షి:**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దామరంచ పరిధిలో పీపీసీ దామరంచ, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికారులు అధికారికంగా ప్రారంభించారు. రైతులకు కనీస మద్దతు సరైన ధర అందించడమే లక్ష్యంగా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా సంఘం అధికారులు మాట్లాడుతూ, రైతులు తమ ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ధాన్యం తేమ శాతం నిర్దేశిత ప్రమాణాలకు లోబడి ఉండాలని, తద్వారా కొనుగోలు ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆఫీసియల్ చైర్మన్ వి. నాగరాజు, సంఘ మాజీ చైర్మన్ జి కమలాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బోయిని శంకర్, సంఘ మాజీ చైర్మన్లు, మాజీ గ్రామ సర్పంచ్లు, గ్రామా రైతులు,బీర్కూర్ మండలం తహసీల్దార్ సవాయి సింగ్, సంఘ ఐ సి. కార్యదర్శి సిహెచ్ వెంకటేష్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు తడ్కల్‌లో ప్రజా పాలన గ్రామసభ

**కంగ్టి, ఏప్రిల్ 01, మన సాక్షి :**



కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో గురువారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి జ్ఞాన్ దేవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ గ్రామసభ సర్పంచ్ ఎలిచల సుగుణ మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్యేక అధికారి ఎంపీఓ లక్ష్మణ్ హాజరవుతున్నట్లు తెలిపారు. కావున గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి



**గోదావరిఖని, ఏప్రిల్ 01,మన సాక్షి:**

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక గాంధీ చౌరస్తాలో జిల్లా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయు సి, ఏఐటీయుసి, సిఐటియు, ఐ ఎఫ్ టి యు, టి యు సి ఐ నాయకులు మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతాయని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు భూమల చందర్, శనిగరపు చంద్రశేఖర్, వేల్పుల కుమార్ స్వామి, ఇ.నరేష్, ఇ. రాజేందర్, చిలుక శంకర్, తోకల రమేష్, అబ్దుల్ కరీం,ఐ రాజేశం, ఎం దుర్గయ్య, కే ఎల్లయ్య,ఎడ్ల రవికుమార్, పెరిక వెంకటస్వామి, డి బుచ్చమ్మ, పెరిక మొండయ్య, ఎస్ ప్రసాద్, పోగుల శేఖర్, బి లింగన్న,అజీముద్దీన్, రాయపోచం. పాల్గొన్నారు.

## ఘనంగా బార్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**ఆమనగల్లు, ఏప్రిల్ 01, మన సాక్షి:**



ఆమనగల్లు జూనియర్ కోర్టులోని బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా బుధవారం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూనియర్ సివిల్ జడ్జ్ స్వరూప కాటం హాజరయ్యారు.ఈ సందర్భంగా రెండవసారి ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా అండేకార్ యాదిలాల్, ఉపాధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శి మధు గౌడ్. కోశాధికారి మల్లేష్ గ్రంధాలయ సెక్రెటరీ గణేష్ గౌడ్ క్రీడా కార్యదర్శి సంతోష్ కుమార్ కార్యవర్గ సభ్యులు దేవేందర్ గౌడ్ సర్దార్ నాయక్ లు నూతన కార్యవర్గంగా ప్రమాణం చేశారు. ఈ నూతన కార్యవర్గ కార్యక్రమానికి సీనియర్ జూనియర్ న్యాయవాదులు హాజరై పూల మాలలు శాలువాలతో నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన అండేకార్ యాదిలాల్ మాట్లాడుతూ తనను ఆదరించి రెండవసారి గెలిపించినందున ఆమనగల్లు బార్ అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.అదే విధంగా నూతన కోర్టు ఏర్పాటు కోసం స్థల సేకరణ కోర్టు నూతన భవన నిర్మాణం అదే విధంగా సీనియర్ కోర్టు షాద్నగర్ నుండి మహేశ్వరం కోర్టుకు వచ్చేటట్లు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ,మల్లేపల్లి జగన్, వెంకట్ గౌడ్,లక్ష్మీనారాయణ, వెంకటేష్, రామకృష్ణ,కొప్పు కృష్ణ, మల్లేష్, జగన్ గౌడ్. మహేశ్వర్,నరేందర్, ప్రభు నాయక్, బీక్య నాయక్, రమేష్, శివ శంకర్,శ్రీశైలం,మహేష్, శ్రీనివాస్, శిరీష, శైలజ, ప్రియాంక. సునీత,మమత,పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్ సూపరిండెండెంట్ మురళీధర్, కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది,లు ఉన్నారు.

## మరకత శ్రీలక్ష్మీ గణపతి దర్శనం.. సకల పాప వినాశనం

**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్ 01, మన సాక్షి:**



కానాజీగూడా లోని మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల ఐదు ఆదివారం నుండి ఏడు మంగళవారం వరకు జరుపుటకు అని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపకులు,కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్య నారాయణ శాస్త్రి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజంగా కొనసాగుటకు భక్తుల సహకారాలు అందించాలని తెలియజేశారు. మరకత శ్రీ లక్ష్మి గణపతి స్వామి దర్శనం సకల పాప వినాశనం మహా మంగళప్రదం అని అన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని



**ఆమనగల్లు, ఏప్రిల్ 01, మన సాక్షి:**

కేంద్ర పభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని బాపూజీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు డిమాండ్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మిక వ్యతిరేకమని ఇవి అమల్లోకి వస్తే ఉద్యోగ భద్రత తగ్గి సంఘాల హక్కులు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు.చట్టాలను యథావిధిగా కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో మేదరి శ్రీను,జంగయ్య, లాలయ్య,నరసింహ,చంద్రయ్య, ఎల్లయ్య,లున్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి వొకేషనల్ పరీక్ష

**రామసముద్రం,ఏప్రిల్ 01,మన సాక్షి:**



రామసముద్రం మండలంలోని జడ్పీ హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్, పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ వొకేషనల్ పరీక్ష బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైంది. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాల వద్ద సిబ్బంది విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలోఏ ఎస్సై హిమా చలపతి హెడ్ కానిస్టేబుల్ జి. మోహన్ లత,మహిళా పోలీస్ లు, వైద్య సిబ్బంది 144 సెక్షన్ అమలు చేసి పోలీస్ బందో బస్త్ ఏర్పాటు చేయడంతో పరీక్ష సజావుగా కొనసాగుతున్నాయి.జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం చిట్టి బాబు పరీక్ష కేంద్రాలు వద్ద ఇన్విజిలెటర్లకు, సిబ్బంది విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా హెచ్ ఎం చిట్టిబాబు ఏర్పాట్లు చేశారు.

## నేడు వార్డు సభలు




**గోదావరిఖని,ఏప్రిల్ 01,మన సాక్షి:**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఏప్రిల్ 2, 2026 గురువారం ఉదయం 10 గంటలకు 60 డివిజన్లలో ఏక కాలంలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. ప్రభుత్వ పథకాలు ,వార్డు సమస్యలు గుర్తించి వాటి పరిష్కారాలపై చర్చించడం లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. స్థానిక కార్పొరేటర్లు , ఇతర ప్రజా ప్రతినిధులు , వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది ఈ సభలో పాల్గొంటారని ఆమె తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు , గృహ జ్యోతి , చేయూత ఫించన్లు , షాదీ ముబారక్ , కొత్త రేషన్ కార్డులు తదితర ప్రభుత్వ పథకాలపై చర్చ ఉంటుందని అన్నారు. కావున ప్రజలు, లబ్ది దారులు వార్డు సభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. కాగా వార్డు సభ నిర్వహణకు సంబంధించి మున్సిపల్ అధికారులు , సిబ్బంది తో నగర పాలక సంస్థ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహిశీచారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర , ఇ ఇ . పి వి రామన్ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లేబర్ కార్డు పంపిణీ

**మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 01, మన సాక్షి:**



అల్వాల్‌లోని మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో నిర్వహించిన లేబర్ కార్డు పంపిణీ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా దరఖాస్తు చేసుకున్న కార్మికులకు లేబర్ కార్డులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని, లేబర్ కార్డు ద్వారా కార్మికులు పలు సంక్షేమ పథకాలు, భద్రతా ప్రయోజనాలు పొందగలరని తెలిపారు. ప్రతి అర్హత గల కార్మికుడు లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు తాను ఎప్పటికప్పుడు కృషి చేస్తానని, వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్మికులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ సింగిల్ విండోలో ఉద్యోగుల మందు పార్టీ..!

**తుంగతుర్తి,ఏప్రిల్ 01, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని మోత్కూర్ రైతు సేవ సహకార సంఘం కార్యాలయాన్ని సింగిల్ విండో ఉద్యోగు లుసెట్టింగ్ రూముగా మార్చి మందు పార్టీ తీసుకున్నారు ఏకంగా చైర్మన్ కుర్చీ పక్కనదుకాణం తెరిచి మందు తాగారు .మంగళవారం అర్ధరాత్రి వరకు మోత్కూర్ సింగిల్ విండో కార్యాలయం తెరిచి ఉంది యదేచ్చగా ఖాళీగా ఉన్న నలుగురు ఉద్యోగుల మందుతాగుతున్నారు .మోత్కూర్ సింగిల్ విండో కార్యాలయ ఉద్యోగులతో పాటు నల్లగొండ గ్రామీణ సహకార బ్యాంకు మోత్కూర్ బ్రాంచ్ ఉద్యోగి పృథ్వీ అడ్డగూడూరు సింగిల్ విండో కంప్యూటర్ ఆపరేటర్ శివతో కలిసి నలుగురు ఉద్యోగులు మందు తాగుతున్న వారిలో ఉన్నారు. విధులు ముగించుకొని కార్యాలయం మూసివేసి వెళ్లాల్సిన ఉద్యోగులు ఇలానే మందు పార్టీ చేయడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రారంభ ఉద్యోగుల చైర్మన్ చాంబర్ కు ఏమాత్రం విలువ ఇవ్వకుండా చైర్మన్ టేబుల్ పై మందు బాటిల్ బజ్జీలు పెట్టుకొని తాగుతున్నారు. ఈ వార్తను కవరేజ్ కోసం వచ్చిన విలేఖరి పై ఇష్టం వచ్చినట్లు తిట్టి బెదిరిస్తూ మీరు రాతలు రాస్తే ఖబర్దార్ అంటూ వారికి ఫోన్ చేసి బనాయిస్తున్నారని జర్నలిస్టు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయ సేవలతో విద్యాభివృద్ధికి విశేష కృషి

**నాగార్జునసాగర్, ఏప్రిల్ 01, మన సాక్షి :**



ఉన్నత విలువలతో 37 సంవత్సరాల పాటు విద్యాశాఖలో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ అనేక మంది విద్యార్థుల పురోభివృద్ధికి తోడ్పడిన వెంకటేశ్వర్ రెడ్డి అభినందనీయుడని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ పేర్కొన్నారు. నాగార్జున సాగర్‌లో నిర్వహించిన ఆయన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మారుమూల గ్రామంలో ప్రైవేట్ పాఠశాల స్థాపించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నత స్థాయికి చేర్చిన ఘనత వెంకటేశ్వర్ రెడ్డిదని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా చేరి 24 సంవత్సరాల పాటు పలు పాఠశాలల్లో సేవలందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు కాలం నారాయణరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా పనిచేసిన వెంకటేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల జాన్ రెడ్డి, పెద్దవూర మండల అధ్యక్షులు ఇరుమాది పాపిరెడ్డి, కార్యదర్శి దుర్గాప్రసాద్, పెద్దవూర మాజీ జెడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గుడపర్తి రాజా ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఓఎస్డీ గోవర్ధన్ రెడ్డి, అంజిరెడ్డి, వాసుదేవుల సత్యనారాయణ రెడ్డి, నర్సిరెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, మరియు పత్రిక మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం రూ:26 వేలు ఇవ్వాలి




**గరిడేపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**

గరిడేపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను చట్టాలను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కే యాకూబ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలను కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. కనీస వేతనం 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. గ్రామాలలో రాజకీయ వేధింపులు జరుగుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారి విమర్శించినారు. ఈ ధర్నా కార్యక్రమంలో సత్యం వెంకన్న. కోట సైదులు, సరిత, శ్రీలక్ష్మి,ఉమా లక్ష్మి, అంజమ్మ,పుష్పాంజలి, సైదమ్మ, కోటేశ్వరి భవాని, వెంకటమ్మ,లక్ష్మి, నాగమణి రాంబాయి, సంధ్య, ధనలక్ష్మి, సావిత్రి సైదమ్మ. గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## అలరించిన వీడ్కోలు సంబరాలు

**కరీంనగర్,ఏప్రిల్ 01,మన సాక్షి :**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈ.సీ.ఈ విభాగం ఫైనల్ ఇయర్ విద్యార్థుల "సయొనర-2కే 26" పేరుతో నిర్వహించిన వీడ్కోలు సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ప్రజ్వలన హాజరై చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ చైతన్యలో నాణ్యమైన విద్యను అభ్యసించిన వందలాది మంది విద్యార్థుల ఉన్నత విద్య కై ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విశ్వవిద్యాలయాల్లో ఎంపికైన విదేశాల్లో స్థిరపడ్డారని తెలియజేశారు. ఈ.సీ.ఈ. డాక్టర్ ఎస్. నరేష్ కుమార్ మాట్లాడుతూ ఈ.సి.ఈ ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం సిలబస్ కే పరిమితం కాకుండా నూతన సాంకేతిక విజ్ఞానం గల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మిషన్ లెర్నింగ్ మొదలగు వాటి పట్ల కూడా విజ్ఞానం పెంపొందించుకున్న వారికి కంపెనీ ఉద్యోగ నియామకాల్లో ప్రాముఖ్యత ఉన్నట్లు తెలియజేశారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో మీడియా ఇన్‌చార్జి గొంటి రమేష్, వివిధ డిపార్ట్‌మెంట్ల విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుమారుడి మృతితో మనస్తాపం..!

### నిప్పంటించుకుని వివాహిత ఆత్మహత్య

**గుర్రంపోడు, ఏప్రిల్ 01,మన సాక్షి:**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని మోసంగి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కుమారుడి మరణాన్ని తట్టుకోలేక మనస్తాపానికి గురైన ఓ వివాహిత నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక ఎస్సై ఎన్.వెంకన్న తెలిపారు.గ్రామానికి చెందిన బొంగరాల వెంకటమ్మ (49) కుమారుడు శ్రీధర్ కొంతకాలం క్రితం మరణించాడు. అప్పటి నుండి ఆమె మానసిక స్థితి సరిగా లేక తీవ్ర ఆవేదనతో ఉండేవారు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం మద్యం సేవించిన ఆమె, తన ఇంటికి సమీపంలోని ఖాళీ స్థలంలో ఒంటిపై నిప్పంటించుకున్నారు. తీవ్రంగా గాయపడిన ఆమె మృతి చెందారు.మృతురాలి పెద్ద కుమారుడు బొంగరాల శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వివరించారు.

## ఆర్టిజన్ కార్మికుల ఏపీఎస్ఈబి రూల్స్ సాధించే వరకు ఉద్యమం ఆగదు


**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 01, మన సాక్షి :**

తెలంగాణలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు శాశ్వత ఉద్యోగులతో సమానంగా ఏపీఎస్.ఈబి. రూల్స్ వర్తించేవరకు ఉద్యమం విరమించేది లేదని 1104 యూనియన్ నారాయణపేట సర్కిల్ ప్రచార కార్యదర్శి జె.వెంకటేష్ , లక్ష్మీ కాంత్ లు ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. గత ముప్పై ఏళ్ల నుండి విద్యుత్ శాఖను నమ్ముకొని విధులు నిర్వహిస్తుంటే ప్రభుత్వం వారి పట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం పట్ల కార్మికులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులకు జీవితంలో వ్యత్యాసం వహించడం ప్రభుత్వం వారి పట్ల తీరని అన్యాయం చేస్తుందిని మండి పడ్డారు.ఆర్టిజన్ కార్మికులంతా టివిఏఈ జే.ఏ.సి.గా రాష్ట్ర నాయకత్వం ఏర్పడి ట్రేడ్ యూనియన్ ల మద్దత్తు కోరారు. ఈ ధర్నా కు 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి బాబా మద్దత్తు తెలిపారు. ఆర్టిజన్ కార్మికుల్లో కొత్త ఉత్సాహం కనపడుతోంది. కార్మికులకు ఏపీఎస్ఈబి రూల్స్, విద్యా అర్హతను బట్టి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

**వంటా మార్పుకు పెద్ద ఎత్తున తరలి రావాలి:**

నారాయణపేట విద్యుత్ సర్కిల్ కార్యాలయం ముందు గురువారం (నేడు) ఉదయం 10:30 గంటలకు వంటావార్పు కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ప్రతి ఆర్టిజన్ కార్మికుడు తప్పకుండా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని 1104 యూనియన్ సర్కిల్ ప్రచార కార్యదర్శి జే.వెంకటేష్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఈ నెలాఖరు వరకు నీళ్లు విడుదల చేయాలి



**తుంగతుర్తి, ఏప్రిల్ 01, మన సాక్షి:**

తుంగతుర్తి మండలానికి శ్రీరాంసాగర్ జలాలు ఈ నెల 3వ తారీకు వరకే చివరి విడత నీటి విడుదల పూర్తి అవుతుందని ఇరిగేషన్ అధికారులు ప్రకటించడం తోతుంగతుర్తి మండలంలోని తాసిల్దార్ దయానందంకు వినతిపత్రం సమర్పిస్తూ మండలంలో రెండువేల ఎకరాల వరి పంట ఎండిపోతుందని. వెంటనే జిల్లా కలెక్టర్ .స్పందించి ఏప్రిల్ నెలాఖరు వరకు నీటి విడుదల చేయాలని. మండల తహసీల్దార్ కి మెమొరాండం అందించడం జరిగింది. మండల టిఆర్ఎస్ అధ్యక్షులు తాడికొండ సీతయ్య మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి వారబందిగా శ్రీరాంసాగర్ జలాలు రైతుల పొలాలకు ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వం నీటి విడుదల ఆలస్యంగా విడుదల చేయడం వలన రైతులు లేటుగా నాట్లు వేశారని. వాటిని కాపాడేవిధంగా నీరు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ అధికారులు స్పందించకుంటే ప్రజాపాలన.. సమావేశాల్లో రైతాంగం ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్.మండలనాయకులు. తునికిసాయిలు. గోపగాని రమేష్. తడకమళ్ళ రవికుమార్. సోమనర్సయ్య. మాతంగి కర్ణాకర్ వెంకటయ్య. వెంకటేష్. సాయికిరణ్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి

**తుంగతుర్తి,ఏప్రిల్ 01, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నాగారం మండలంలో భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12000 ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయిన నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయలేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిమట్టి పెళ్లి సైదులు ఆరోపించారు. బుధవారం తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోనినాగారం మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు, మెడికల్ కిట్టు, టెంటు, పారా, గడ్డపార వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిపులుసు సత్యం, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాములు, మల్లేష్, వెంకన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాములకు మంటలు



**మేళ్లచెరువు, ఏప్రిల్ 01,మన సాక్షి:**

మేళ్లచెరువు మండలం వేపలమాదారంలో గడ్డివాములకు ప్రమాదవశాత్తూ మంటలు అంటుకున్నాయి. గ్రామానికి చెందిన ఆవుల వెంకయ్యకు చెందిన ఈ గడ్డి వాములకు మంటలు వ్యాపించడంతో గమనించిన స్థానికులు స్థానిక మహాసిమెంట్ పరిశ్రమకు సమాచారం అందించడంతో సకాలంలో ఫైరింజన్ చేరుకోవడంతో మంటలను అదుపుచేశారు.

## సేవా దృక్పథంతో పనిచేసే ఎప్పుడు మర్చిపోరు..!

**చింతపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**




ఏ వృత్తిలో ఉన్న ఉద్యోగ బాధ్యతతో పాటు సేవా దృక్పథం తో పనిచేసే వ్యక్తులను ప్రజలు ఎప్పుడు మర్చిపోరు అని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కాలం నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శి మేకల జానారెడ్డి, పేర్కొన్నారు. బుధవారం చింతపల్లి మండల కేంద్రంలోని జిపిఆర్ ఫంక్షన్ హాల్ లో కర్నాటి పద్మ సత్యనారాయణ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గడియ గౌరారం లో విధులు నిర్వర్తిస్తూ పదవి విరమణ పొంది బుధవారం పిఆర్టియు సంఘం ఆధ్వర్యంలో వారికి ఘనంగా పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ పదవి గ్రహిత కర్నాటి పద్మమ్మ గత 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ చింతపల్లి మండలంలో జిసిడిఓ, ఎమ్మార్పీగా విధులు నిర్వర్తించి నిస్వార్థ సేవతో పని చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య,పి ఆర్ టి యు మండల అధ్యక్షులు పి. వాసుదేవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు నారాయణ, ఆనంద్, కృష్ణవేణి, లక్ష్మి, చింతపల్లి జిహెచ్ఎం ఆర్ లక్ష్మి, కురుమేడు ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి, కురంపల్లి. ప్రధానోపాధ్యాయులు పద్మాచారి, వింజమూరు ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, మాజీ ఎంఈఓ గోపాల్ రెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు తండు కృష్ణ కౌండిన్య, మాజీ ఎంఈఓ కేశగోని అని సత్య గౌడ్. వ్యాఖ్యాత జల్దా జయరాములు, పి ఆర్ టి యు టి ఎఫ్, ఉపాధ్యాయ సంఘ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దాసి సుదర్శన్ జీవితం ఒక కాన్వాస్ లాంటిది

**నాగార్జునసాగర్, ఏప్రిల్ 01,మన సాక్షి :**




ప్రముఖ కళాకారుడు, జాతీయ అవార్డు గ్రహీత దాసి సుదర్శన్ జీవితం ఒక కాన్వాస్ లాంటిదని మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ అధ్యక్షులు బి సాంబశివరావు అన్నారు. నాగార్జునసాగర్ లోని దాసి సుదర్శన్ స్మారక చిత్ర కళానిలయం లో దాసి సుదర్శన్ రెండవ వర్ధంతి సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసి సుదర్శన్ సతీమణి స్వతంత్రమ్మ, దాసి సుదర్శన్ అభిమానులు, మిత్రులు, కవులు, కళాకారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతు దాసి సుదర్శన్ నాగార్జున సాగర్ వాసులకు చిరస్మరణీయుడని సాగర్లోని ఏ చిత్రకళలో లోనైనా ఏ సాహిత్య వేదికలో అయినా గుర్తుకు వస్తుంటాడని అన్నారు. ఈ సమావేశంలో కల్వకుర్తికి చెందిన కట్ట కోటేశ్వరరావు ,సమత కుమారుడైన ఏడవ తరగతి చదువుతున్న రిక్కీ తేజ్ చార్కోల్ పెన్సిల్ తో వేసిన చిత్రాల ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దాసి సుదర్శన్ స్మారక చిత్రకళానిలయం నిర్వహణ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు తెలంగాణ గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్, ప్రముఖ కార్టూనిస్ట్ నర్సింగ్, కెవి, కవి రాజు, సమతా ప్రసాద్, మట్టి మనిషి పాండురంగారావు, బాలేశ్వర్, హరికృష్ణ,స్వతంత్ర, మున్నా, విష్ణుమూర్తి, డాక్టర్ పగడాల నాగేందర్, దుర్గాప్రసాద్, బి రామయ్య,బండారు విజయ, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నేల 3 నుంచి 6 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు

**చింతపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని మదనాపురం గ్రామంలో హైదరాబాదు–నాగార్జునసాగర్ రహదారి వెంట నెలకొని ఉన్న శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఏప్రిల్ 3 నుండి 6 వ తారీకు వరకు అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగ నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వం సన్నద్ధం చేస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్, దేరంగుల మహేష్, స్థానిక సర్పంచ్ జంగిటి విజయలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 300 సంవత్సరాల క్రితం గ్రామంలో నెలకొని ఉన్న ఈ దేవాలయం ఎండోమెంట్ కాబడి ప్రతి సంవత్సరం స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఎంతో వైభవపేత్తంగా, భక్తిశ్రద్ధలతో ఆలయ కమిటీ నిర్వాహకులు చేపడుతున్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడ స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహించేందుకు గుట్ట వద్ద భక్తుల రాక కోసం సర్వం సన్నద్ధం చేస్తున్నట్లు వారు వివరించారు. 3వ తారీఖున స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 4వ తారీకుప్రత్యేక పూజ కార్యక్రమాలు, 6వ తారీకు స్వామి వారి రథోత్సవం సాయంకాలం ఊరేగింపు కార్యక్రమాలతో ఈ బ్రహ్మోత్సవాలు పూర్తి కానున్నాయని వారు పేర్కొన్నారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు వారు పేర్కొన్నా రు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు వేలాది మంది భక్తులు హాజరై స్వామివారి బ్రహ్మోత్సవాలను తిలకించాలన్నారు.

భక్తులు రానున్న సందర్భంగా ఆలయ ప్రాంగణంలో, గుట్ట సమీపంలో భక్తుల కోసం సకల సౌకర్యాలు సమకూరుస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# ఆర్టీసి కార్మికుల హక్కుల పరిరక్షణకై ఉద్యమించాలి

**సూర్యాపేట,ఏప్రిల్ 01,మన సాక్షి:**



కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరించి కార్మిక హక్కుల్ని కాలరాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా విధానాలపై కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీ రక్షణ–కార్మికుల హక్కుల పరిరక్షణకై పోరాడాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్త" బ్లాక్ డే" లో భాగంగా డిపోలో కార్మికులు బ్యాడ్జీలు, నల్లరిబ్బన్ లు ధరించి డిపో ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల సుధాకర్, డిపో అధ్యక్ష కార్యదర్శులు దేగల రవి, ఉప్పు లక్ష్మయ్య, టిఎంయు (టీ )డిపో కార్యదర్శి భాస్కర్, టీఎంయూ (ఏ ) డిపో నాయకులు భాను నాయక్, ఐ ఎన్ టీ యి సి డిపో కార్యదర్శి డి ఆర్ కుమార్, ఈ యి డిపో అధ్యక్షులు సేవియా వివిధ యూనియన్ల సంఘాల నాయకులు శ్రీకంఠం, శ్రీనివాస్ రెడ్డి, రమణ,సైదులు, వెంకన్న, అయోధ్య, ఘని, మురళి,అక్బర్, రాము,వెంకన్న, ఎలంద్ర,బేగం, స్వరూప, హైమావతి,శ్రీదేవి,శృతి, మమత తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ భరోసా వెంటనే అమలు చేయాలి



**కేతేపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో ఒకటైన వ్యవసాయ కార్మికులందరికీ ఆత్మీయ భరోసా కింద 12,500 ఇస్తానని నేటి అమలు చేయలేదని, వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో బుధవారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు వెంకటయ్య, వ్యవసాయ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చింతపల్లి లూర్దు మారయ్య, చేగోని నాగయ్య, ఉపాధి కార్మిక సంఘం నాయకులు నేలపట్ల అనుసూర్య, నేరెళ్ల జ్యోతి, పుణ్యమూర్తి, రేణుక, దర్శనం భాగ్యమ్మ, బొజ్జ వెంకటమ్మ, చింతకాయల మారయ్య, తదితరులు పాల్గొన్నారు

## సంఘ బంధాల అభివృద్ధి కోసం
# భవన నిర్మాణాలు

**పెన్ పహాడ్,ఏప్రిల్ 01,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంఘం బంధాల అభివృద్ధి కోసం , సంఘ బంధాల మహిళలు సమావేశం ఏర్పాటు చేసుకోవడం కొరకు భవన నిర్మాణాలు చేపడుతున్నారు. మండల పరిధిలోని మేఘ్య తండా లో సంఘ బంధం 2 వివో ఏ భవనం స్థలదాత మరియు భవన నిర్మాణ కర్త సర్పంచ్ భూక్య రాజు భవన నిర్మాణం పూర్తి చేసిన సందర్భంగా బుధవారం ఏపిఎం అంజయ్య మరియు సిసి వెంకన్న నూతన పొదుపు కార్యాలయాన్ని పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ బంధం పొదుపు సంఘాలలో ఉన్న మహిళలకు సమావేశం ఏర్పాటు చేసుకోవడం కొరకు తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణాలు చేయడం ఎంతో ఆనందదాయకమని ఆయన అన్నారు. మండలంలో నిర్మాణం జరుగుతున్న పొదుపు సంఘాల కార్యాలయాలను త్వరగా పూర్తి చేసి కార్యాలయాలను ప్రారంభించాలని పలు గ్రామాల సర్పంచులను ప్రజా ప్రతినిధులను కోరినారు.

# రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..!

**హాలియా,ఏప్రిల్ 01,మన సాక్షి:**



హాలియా మున్సిపాలిటీ పరిధిలోనీ రోడ్లపై స్థిరంగా ఆక్రమించిన తోపుడుబండ్లపై మరియు షాపు యజమానులు రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారికి పోలీస్ వారి సహకారంతో వాటిని తొలగించి జరిమానా విధించామని మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించే విధంగా రోడ్లపై అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు మరియు వ్యాపార కార్యకలాపాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల సౌకర్యం, ట్రాఫిక్ సజావుగా నడవడం,పట్టణ శుభ్రత దృష్ట్యా అందరూ మున్సిపాలిటీకి సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమం ఎస్ఐ సాయి ప్రశాంత్, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం చాకలి వాగు ఆకస్మిక తనిఖీ

**మోతే ఏప్రిల్ 01, మన సాక్షి:**



మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ శివారు చాకలి వాగులో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతుందని విశ్వాసనియమైన సమాచారం రావడంతో బుధవారం ఆర్డిఓ వేణు మాధవరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.వాగు ఇసుక తవ్వకాలలో కొత్తగూడెం గ్రామానికి చెందిన ఎనిమిది మంది ట్రాక్టర్ యజమాలను గుర్తించిన వారిని స్థానిక తాహసిల్దార్ వెంకన్న ను బైండోవర్ చేయాలని ఆదేశించారు.అదేవిధంగా వాగులోకి వాహనాలు ప్రవేశించకుండా ఆర్ఐ కరుణాకర్ రెడ్డి జెసిబిల సాయంతో వాగు ఇరువైపుల కందకాలు తవ్వించడం జరిగిందని అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో కూడలి ,పాలేరు వాగుల నుంచి కాకుండా ఇంకా ఇతర ఎక్కడి వాగులోంచి ఆవాస గ్రామాల నుండి ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా తీసుకుని తరలిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు ఆయన వెంట జి పి వో ప్రవీణ్ లు ఉన్నారు.

# పాత జీఓ ప్రకారం అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కలెక్టర్ కు వినతి

**సూర్యాపేట,ఏప్రిల్ 01,మన సాక్షి:**



కొత్త జీవోతో అక్రిడేషన్ కార్డులను తగ్గించడం సరి కాదని పాత జీవో ప్రకారం అర్హులైన ఆందరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో బుదవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు వజ్జ వీరయ్య, గుండా శ్రీనివాస్ గుప్తా, మిక్కిలినేని శ్రీనివాసరావులు మాట్లాడుతూ పాత జీవో ప్రకారం పట్టణంలో పని చేసే ప్రతి విలేకరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. మండలాల విలేకరులకు యదావిధిగా కార్డులు ఉన్నప్పటికి పట్టణాల్లో కార్డుల సంఖ్యను తగ్గించడం సరి కాదన్నారు. బీట్ల పరంగా చూసుకుంటే పట్టణాల్లో మున్సిపాల్టీ, కలెక్టరేట్, క్రైం తదితర విలేకరులు ఉంటారు కాబట్టి వారందరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం పునరాలోచించి కొత్త జీవో ద్వారా కాకుండా పాత జీవో ద్వారా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు వాసా చంద్రశేఖర్, నాయిని శ్రీనివాసరావు, షేక్ జహంగీర్, శ్యాంసుందర్రెడ్డి, రాంబాబు, వల్లాస్ ప్రవీణ్, బుక్క రాంబాబు, శేఖర్, గునగంటి సురేష్, చౌగాని నరేందర్, యాకయ్య, పి. సైదిరెడ్డి, దేవరగట్ల సతీష్, సుంకరబోయిన వెంకటయ్య, కందుల నాగరాజు, రవి, పడిసిరి వెంకట్, పిన్నెల్లి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు అన్నదానం

**సూర్యాపేట,ఏప్రిల్ 01,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శబరినగర్ అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామికి ఉత్తర నక్షత్రం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృత అబిషేకంతో పాటు ప్రత్యేక అలంకరణలు చేసి విశేష - పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు బెలిదె శ్రీనివాస్, మిట్టంపల్లి రమేష్, శ్రీనివాస్ రెడ్డి, అన్నదాన దాత గోపగాని లింగయ్య గౌడ్ నీలమ్మ, మనసాని రామూర్తి, వెంశెట్టి మధు గుండా సంతోష్, సంపత్, శ్రీనివాస్, రాజు ముత్యంరాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



**సూర్యాపేట,ఏప్రిల్ 01,మన సాక్షి:**

కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నిర్వహిస్తున్న దేశవ్యాప్త బ్లాక్ డే సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద ఐ ఎన్ టి యు సి, ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో నల్ల బ్యానర్ ను ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబులు పాల్గొని మాట్లాడుతూ..దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కార్మిక సంఘాలు ఉద్యమిస్తున్న మోడీకి చీమ కుట్టినట్టు కూడా లేదని భవిష్యత్తులో ఈ ప్రభుత్వానికి కార్మిక వర్గం తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుక్కయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కుసుకుంట్ల సైదులు, సామా నర్సిరెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు సాయికుమార్, కంచనపల్లి సైదులు, అరవపల్లి, కరుణాకర్, సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీల ఏర్పాటు

**కేతేపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**



కేతేపల్లి మండలంలోని ఉప్పలపహాడ్ తుంగతుర్తి చెరుకుపల్లి గ్రామాలలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను ఆయా గ్రామాల సర్పంచ్, కార్యదర్శి ల ఆధ్వర్యంలో బుధవారం నియమించటం జరిగిందని ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు, డ్రాప్ అవుట్ పిల్లలు, డ్రగ్స్ వినియోగం, బాల బాలికల అక్రమ రవాణా వంటి విషయాల గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనేది కమిటీలో కమిటీలలో చర్చించడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి లోని కేజీబీవీ స్కూల్లో పై విషయాల మీద వ్యాసరచన పోటీలు పెట్టి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగిందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, కేజీబీవీ స్కూల్ ఏ ఎస్ ఓ రేవతి, ఆశ్రిత ఎన్జీవో ఝాన్సీ, అంగన్వాడీ టీచర్లు ఇందిర, కళావతి, సరిత స్వరూప, ప్రేమలత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# వెలిదండలో బోరింగ్ మరమ్మతులు

**గరిడేపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**



మండలంలో వెలిదండ గ్రామంలో ప్రజలకు వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా ముందుగానే సమస్యను గుర్తించి మెరుగుపరిచే దిశగా గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య బ్రిడ్జ్ కింద ఉన్న బోరింగ్ను మరమ్మతులు చేయించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీసాల వెంకటేశ్వర్లు,చెన్నగాని రాములు, అలాగే గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

## టీటీడీసీఏ ఫార్మాసిస్టు కమిటీ చైర్మన్‌గా యెదిరె రమేశ్..!

**అందోలు,మార్చి 01,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఫార్మాసిస్ట్ కమిటీ చైర్మెన్‌గా జోగిపేటకు చెందిన యెదిరె రమేశ్‌ను నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోడుపునూరి రాజు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కోశాధికారిగా రమేష్ అసోసియేషన్ కి చేసిన విశిష్ట సేవలను అందిస్తున్నందుకుగాను రాష్ట్ర కెమిస్ట్ అసోసియేషన్ కార్యవర్గంలోకి తీసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఫార్మాసిస్టు చైర్మన్‌గా నియమించినందుకుగాను రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రమేష్ నియామకం పట్ల జోగిపేట మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ సాయిబాబ, నాయకులు గుండా శ్రీనివాస్, కాశీనాథ్‌లు అభినందనలు తెలిపారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

**సూర్యాపేట,ఏప్రిల్ 01,మన సాక్షి:**



రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా తన వంతు కుషి చేస్తానని రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షులు జలగం సత్యంగౌడ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కమిటీ నూతన కార్యవర్గ గౌరవాధ్యక్షులుగా ముదిరెడ్డి గోపాల్రెడ్డి, దేవత్ కిషన్నాయక్, ప్రధాన కార్యదర్శిగా వెన్న శ్రీనివాస్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న,ఉపాధ్యక్షులుగా పాల్వాయి వెంకన్న, పిడమర్తి నాగేశ్వరి, మాదాసు విజయారాణి, దొంతుల ఉమా, దూగుంట్ల పద్మ, కోశాదికారి పానుగంటి గిరీష్, సహాయ కార్యదర్శులు బానోతు జానునాయక్, అయితగాని మల్లయ్యగౌడ్, జలగం లోకేష్, సారగండ్ల కోటేష్, పిల్లలమర్రి రాజు, సోమగాని వేణు, సంయుక్త కార్యదర్శులుగా ఆకుల మారయ్యగౌడ్, రాపర్తి జానయ్యగౌడ్, రాచకొండ నగేష్, పట్టేటి సాయికుమార్, వెన్నమల్ల కళావతి, మరిపడగ చంద్రకళ, ఏర్పుల మణిలను ప్రకటించి మాట్లాడారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రజలకు సూర్యాపేట జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తగిన వసతులు కల్పించాలన్నారు. అనంతరం రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మహళా సభ్యురాళ్ళు కలసి జిల్లా అధ్యక్షులు జలగం సత్యంగౌడ్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల పై కేసు నమోదు

**చింతపల్లి, ఏప్రిల్ 01,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని కురుమేడు గ్రామ శివారులో కొందరు యువకులు పేకాట ఆడుతున్నట్లు తగు సమాచారం బుధవారం పోలీసులకు అందింది. విషయం తెలుసుకున్న చింతపల్లి ఎస్ ఐ ముత్యాల రామ్మూర్తి తన సిబ్బందితో వెళ్లి రైడ్ చేయగా ఆరుగురు వ్యక్తులు పట్టుబడినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి వద్ద నుండి నాలుగు మోటార్ వెహికల్,ఆరు సెల్ఫోన్లు, అదే విధంగా 16,100 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

**అర్వపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అరికడుతూ సమాజంలో బడుగు బలహీన వర్గాల వారికి చేయూత కలిపిస్తూ, కమ్యూనిస్టు పార్టీ తీసుకుని నిర్ణయాలను ప్రజలందరూ ఆమోదించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. బుధవారం మల్లు స్వరాజ్యం, స్మారక భవనంలో సిపిఎం మండల కార్యదర్శి వజ్జా శ్రీనివాస్, అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గం స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఈనెల 8 9 తారీకులలో నియోజకవర్గ కేంద్రం తుంగతుర్తి లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి యువకులు మేధావులు సామాజిక కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కార్యవర్గ సభ్యురాలు, ఏకలక్ష్మి, మట్టి పెళ్లి సైదులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్యం నాగార మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి మండల కమిటీ సభ్యులు వెంకన్న, విజయ్ కుమార్ ప్రభాకర్, పాల్గొన్నారు.

## ధాన్యం లారీలను వెనక్కి మళ్లింపు

**దామరచర్ల,ఏప్రిల్ 01,మన సాక్షి:**




ఆంధ్ర నుంచి అనుమతి లేకుండా అక్రమంగా తెలంగాణకి తరలిస్తున్న ధాన్యం లారీలను వాడపల్లి పొందుగుల్ల అంతర్ రాష్ట్ర సరిహద్దు వద్ద వాడపల్లి పోలీసులు నిలిపివేశారు. సరైన పత్రాలు లేని సుమారు 20 లారీలను తిరిగి వెనక్కి పంపిస్తున్నట్లు తెలిపారు. వరి కోతల సమయంలో ఆంధ్ర నుంచి అధిక సంఖ్యలో వరి ధాన్యాన్ని తెలంగాణకు తరలిస్తున్న క్రమంలో తెలంగాణ పోలీసులు చెక్పోస్ట్ వద్ద పహారకాసి అనుమతి లేని లారీలను తెలంగాణలోకి ప్రవేశించకుండా తిరిగి ఆంధ్రకు పంపిస్తున్నట్లు వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా సెయింట్ మేరీస్ స్కూల్ పేరెంట్స్ డే, సెలబ్రేషన్స్

**గుర్రంపోడు,ఏప్రిల్ 01,మన సాక్షి:**




నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పేరెంట్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమం బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని గాలి జంగయ్య ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుర్రంపోడు మండలం మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్, స్థానిక సర్పంచ్ జాల యాదయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి పాఠశాల ప్రిన్సిపాల్ వీజే జోసెఫ్, డైరెక్టర్లు మహాదేవ శర్మ, బిజు జోసెఫ్,శిజో జోసెఫ్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వీజే జోసెఫ్, డైరెక్టర్ మహదేవ్ శర్మ మాట్లాడుతూ.. 2009వ సంవత్సరంలో గుర్రంపోడు మండల కేంద్రంలో మొదటగా సెయింట్ జోసెఫ్ పాఠశాలను ప్రారంభించి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వెసులుబాటుగా ఉండే విధంగా నామమాత్రపు ఫీజులతో పాఠశాలను విజయవంతంగా 16 వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా మమ్ములను ఆదరించిన గుర్రంపోడు మండలంలోని తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, గుర్రంపోడు మండల కేంద్ర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన లేబర్ చట్టాలను రద్దు చేయాలి



**కేతేపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**

కేతేపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఆశా, గ్రామ పంచాయితీ, అంగన్వాడీ వర్కర్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమల్ల సుధీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని వాటి స్థానం లో పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని నూతన లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేసేవరకు అలుపు లేకుండా ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని అన్నారు. కార్మికులకు ఏ చిన్న సమస్యలు వచ్చిన వాటిని పరిష్కారం చేయడం కోసం నిరంతరం పోరాటాల నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఆదిలక్ష్మి, సునీత, రాణి, జ్యోతి దిలీప్, లక్ష్మి, రేణుక, తది తరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప జన్మ నక్షత్రం.. అల్పాహారం పంపిణి

**సూర్యాపేట,ఏప్రిల్ 01,మన సాక్షి:**



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు గురుస్వామి ఆధ్వర్యం లో అయ్యప్ప జన్మ నక్షత్రంను పురస్కరించుకొని పట్టణంలోని అల్పాహారం పంపిణి చేశారు. పట్టణంలోని వివిధ చౌరస్తా లలో ఉంటున్న అనాధలకు,వ్యాపార నిమిత్తం పట్టణానికి వచ్చిన వారికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లోక కళ్యాణర్థం అయ్యప్ప స్వామి వారు ఉత్తర పాల్గొన నక్షత్రంలో జన్మించిన సందర్భంగా దాన ధర్మ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. హరి హరుల పుత్రుడు ఆయునా అయ్యప్ప సేవచేసుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. దయార్దులు ఆయన వారు అందరు విధిగా ఇతరులకు తమ శక్తి మేరకు సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగు స్వాతి,సాయి ప్రీతి, శ్రీనివాస్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

## పేటలో చికెన్ సెంటర్ల బంద్.. భారీ నిరసన ర్యాలీ



**సూర్యాపేట,ఏప్రిల్ 01,మన సాక్షి:**

కార్పోరేట్ ఫౌల్ట్రీ యజమానులు సిండికేట్గా మారి టేడర్లకు, చిన్న దుకాణాలకు ఇచ్చే మార్జిన్ను తగ్గించడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ సూర్యాపేట పట్టణ చికెన్ సెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చికెన్ షాపులు బంద్ పెట్టి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి. తిరుమల్రెడ్డి మాట్లాడుతూ కార్పోరేట్ ఫౌల్ట్రీ యజమానులు రోజుకో విధంగా చికెట్ ధర నిర్ణయించడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని వినియోగదారుల చేత మాటలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఫౌల్ట్రీ యజమానులతో ప్రభుత్వం చర్చలుహ జరిపి మాకు చిన్న చిన్న చికెనపులకు న్యాయం చేయాలన్నారు. సంఘం గౌరవాధ్యక్షులు ఎస్.కె.అఫ్జల్ మాట్లాడుతూ కార్పోరేట్ పౌల్ట్రీఫాంలు తమ బాధను అర్థం చేసుకొని గతంలో ఇచ్చిన మాదిరిగానే మార్జిన్ ఇచ్చి వ్యాపారాలు సజావుగా సాగేలా సహకరించాలన్నారు .వినియోగదారులు కూడా జరుగుతున్న పరిణామాలను, చికెన్ దుకాణాల యజమానులు ఎదుర్కొంటున్న పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి.వి.రెడ్డి. సైదులు, కిరణ్ రెడ్డి ఎజాజ్, ఇంతియాజ్, మణికంట అనంతు, అయుబ్ఖాన్, రాయాల్ మాలిక్, ఆర్.ఆర్. వెంకటేష్, రేష్మా ఫరీద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్ష ప్రచార సమితి నూతన మండల కమిటీ ఎన్నిక

**గరిడేపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**




అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి గరిడేపల్లి మండల నూతన కమిటీని బుధవారం ఘనంగా ప్రకటించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్నపల్లి శీను గురుస్వామి, గరిడేపల్లి అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ వీరమల్ల రమేష్ గురుస్వామి, మండల అధ్యక్షులు తాళ్ల నరేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించి, నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండల గౌరవ అధ్యక్షులుగా ఎడవెల్లి వెంకటరెడ్డి, ఎస్. పంతులు,రాజలింగం, సత్య నారాయణ, కర్నే లక్ష్మీనారాయణ, ముత్తినేని సోమయ్య, బచ్చు వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా తాళ్ల నరేష్ గురుస్వామి, ఉపాధ్యక్షులుగా త్రిపురం లక్ష్మారెడ్డి, వీరం రెడ్డి శంబిరెడ్డి, అంజయ్య బాల్తూరి, పరిక వెంకన్న, నరేందర్ గురుస్వామి బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన కార్యదర్శులుగా కానుగు మల్లయ్య, చినగాని మహేష్, కార్యదర్శులుగా బండ వెంకటరెడ్డి, బానోత్ రామకృష్ణ, తుమ్మలపల్లి రామంజి, కోశాధికారిగా మన్నెం మట్టా రెడ్డి నియమితులయ్యారు. వీరితో పాటు అనంత శేఖర్, లక్కమల్ల ఉపేందర్, బత్తిని సైదులు, చిలక కాశయ్య తో పాటు 07 మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండ నర్సిరెడ్డి,కర్నే రామ నర్సిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. సమితి ఆశయాలకు అనుగుణంగా మండలంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచారానికి కృషి చేస్తానని నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు

## జర్నలిస్ట్ కు జిల్లా ఎస్పీ ఆర్థిక సహాయం

**సూర్యాపేట,ఏప్రిల్ 01,మన సాక్షి:**



విధి నిర్వహణలోనే కాకుండా ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి సూర్యాపేట పోలీసులు ముందంజలో ఉంటామని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సూర్యాపేట పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ తల్లాడ చందన్ కుమారుడు హయాన్ చంద్ర ఆటిజం సమస్యతో బాధపడుతుండగా అతనికి వైద్య ఖర్చులకు గాను ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని, బాబుకు మెరుగైన వైద్యం అందించడానికి ఖర్చు చాలా అవుతుందని, కుటుంబానికి ఆర్థిక భారంగా ఉన్నదని సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై జిల్లా ఎస్పీ నరసింహ స్పందించారు. వెంటనే బాబుకు మెరుగైన వైద్యం అందించడానికి గాను జిల్లా పోలీస్ శాఖ తరపున జర్నలిస్ట్ తల్లాడ చందన్ కు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో చేతులమీదుగా కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాబు హయన్ చంద్ర త్వరగా కోలుకొని అందరి పిల్లల్లాగా ఆడుకుంటూ ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు.

## వార్డు సభలకు అవగాహన కార్యక్రమం




**హాలియా,ఏప్రిల్ 01,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం వార్డు సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని హాలియా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు సభ కార్యక్రమంలో చర్చించవలసిన అంశాలు, ముఖ్యమంత్రి సందేశం వివిధ ముఖ్యమైన పథకాలు, సాధించిన విజయాలు, ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాల లబ్ధిదారుల అభిప్రాయాలను స్వీకరించడం మరియు ప్రగతి ప్రణాళిక కోసం వార్డు స్థాయి అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించి వార్డులోని సమస్యలను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో హాలియా మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి, 2 వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ నకిరేకంటి, 4 వ కౌన్సిలర్ కడమంచి ప్రమీల,5వ వార్డ్ కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి, 6 వ వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసు రాజు, 9 వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,11 వ వార్డు కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ బాబు,12 వ కౌన్సిలర్ ఎడవల్లి మేరీ పాల్గొన్నారు.